54919

కథా నిలయం
శ్రీకాకుళం

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

ఫిబ్రవరి 10, 2008

విలన్ వాలెంటైన్లు

హ్యాపీ బర్త్‌డే

(ఫిబ్రవరి-10-2008 నుంచి
ఫిబ్రవరి-16-2008 వరకు)

రాహుల్(బుర్రి)
8సం॥, ఫిబ్రవరి-12
శోభారాణి-వెంకన్న
రేవతి సెంటర్-ఖమ్మం

ఎం. భావన
9సం॥, ఫిబ్రవరి-12
శ్రీదేవి-శ్రీకాంత్
సహకారనగర్-ఖమ్మం

వై.సృజనప్రియ
10సం॥, ఫిబ్రవరి-15
ధనలక్ష్మి-వెంకటేశ్వర్లు
సారపాక-ఖమ్మం

వై. రికిల్‌రెడ్డి
6సం॥, ఫిబ్రవరి-13
కల్పన-గోవర్ధన్‌రెడ్డి
ఖమ్మం

సృజన
1సం॥, ఫిబ్రవరి-2007
సత్యవేద-ప్రహ్లాద్
పెద్దతూండ్ల-రంగారెడ్డి

ఎ. హరితశ్రీ
2సం॥, ఫిబ్రవరి-11
ఎలిజబెత్‌రాణి-నాగేశ్వరరావు
కృష్ణలంక-విజయవాడ

ఎం. మైథిలి
3సం॥, ఫిబ్రవరి-2005
ఆదిలక్ష్మి-మల్లికార్జునరావు
రాణిగారితోట-విజయవాడ

ఎం. కృష్ణసాయిమూర్తి
2సం॥, ఫిబ్రవరి-13
రేఖ-శేషు
ఖమ్మం

డి. సాయిప్రియ
4సం॥, ఫిబ్రవరి-2004
రామలక్ష్మి-సత్యనారాయణ
సీతాపురం-ఖమ్మం

బి. అరుణ
2సం॥, ఫిబ్రవరి-2006
రాజేశ్వరి-దస్తగిరిరెడ్డి
నాగరాజుపేట-కడప

ఎం.జోత్స్న
లక్ష్మి-రాజయ్య
కొడిమ్యాల-కరీంనగర్

కె. అఖిలశ్రీ
భారతి-చంద్రయ్య
కొడిమ్యాల-కరీంనగర్

కథా నిలయం
శ్రీకాకుళం



వైద్యరంగానికి చాలినన్ని నిధులు కేటాయించాలి

మన అతిథి

పేరు	-	దేమె రాజారెడ్డి
పుట్టిన తేదీ	-	18, నవంబరు, 1938
జన్మస్థలం	-	నార్లాపురం, మెదక్ జిల్లా
ప్రస్తుత నివాసం	-	హైదరాబాద్
హైస్కూల్ విద్య	-	కామారెడ్డి, నిజామాబాద్ జిల్లా
ఇంటర్	-	సిటి కాలేజీ, హైదరాబాద్
ఎంబిబిఎస్	-	గాంధీ మెడికల్ కళాశాల, హైదరాబాద్
ఉన్నత విద్య	-	ఎఫ్ఆర్‌సిఎస్ (జనరల్ సర్జరీ), ఎఫ్ఆర్‌సిఎస్ (న్యూరో సర్జరీ, ఇంగ్లండ్‌లో)
వృత్తి	-	గాంధీ, ఉస్మానియా, నిమ్స్‌లో న్యూరో సర్జన్‌గా, నిమ్స్ డైరెక్టర్‌గా పని చేసి రిటైరయ్యారు.
ప్రవృత్తి	:	రచనా వ్యాసంగం, దక్షిణ భారతదేశంలోని నాణేలపై పరిశోధన, 100 నాణేల మీద పరిశోధనలు జరిపారు. దక్షిణ భారతదేశ నాణేల పరిశోధనలపై వెలువడే పత్రికకు సంపాదకులుగా పని చేస్తున్నారు. వైద్య రంగంలోని వివిధ అంశాలపై ఇప్పటికి 200 ఆర్టికల్స్, కొన్ని పుస్తకాలు రాశారు.

వైద్యులు అంకితభావంతో, వృత్తి ధర్మానికి కట్టుబడి సేవలు అందించాలి. మనదేశంలో వైద్య-ఆరోగ్య రంగానికి చాలినన్ని నిధుల కేటాయింపు జరగటం లేదు. తగినంత సిబ్బందిని రిక్రూట్ చేయడంలేదు. ఉన్న సిబ్బంది తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి వెళ్లిపోతున్నారు. ఇప్పటికే వైద్యరంగం నిర్వీర్యమైపోయింది. ఇటువంటి కొన్ని కారణాల వల్ల ప్రభుత్వాసుపత్రుల పట్ల ప్రజల్లో చులకన భావం ఏర్పడుతోంది. ఒకవేళ ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్పెషలిస్టులు తయారయినా వారు సమర్థవంతంగా పని చేయటానికి కూడా కనీస సౌకర్యాలు లేవు. స్పెషలిస్టులు అవుట్ పేషెంట్ విభాగంలో రోగులను పరీక్షించి మందులు రాసి పంపడానికే పరిమితం కావాల్సి వస్తోంది. ముందుగా ప్రభుత్వాసుపత్రుల్లో రాజీనామా చేసిన వైద్యులను వెనక్కు పిలిపించాలి. వారి సేవలను వినియోగించుకోవాలి. ఇకనైనా దీన్ని మార్చకపోతే సామాన్యుడికి వైద్యం అందకుండా పోతుంది. 'ధర్మాసుపత్రి' అనే పదానికి అర్థం లేకుండా పోతుంది. ముందుగా జనాభాకు సరిపడా వైద్యశాలలను నిర్మించి. అధిక నిధులు వెచ్చించి, ప్రజారోగ్యాన్ని కాపాడే బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవాలి.

మన సంస్కృతి సంప్రదాయాలను, విలువలను కాపాడాలి. దాని కోసం చిన్నతనం నుండే అవగాహనను కల్పించాలి. పిల్లలకు మానవతా విలువలను నేర్వాలి.

Dr. Raja Reddy

ఈ సంచికలో....

టపా	...	2
ఆరోగ్యం	...	3
సీరియల్	...	8
సినిమా కబుర్లు	...	10
రుచి	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
లాహిరి లాహిరిలో	...	20

ఇంకా...

మంచిపుస్తకం ...6

ప్రపంచీకరణలో మహిళాపర్వం



సమ్‌థింగ్ స్పెషల్ ... 4

గులాబీల గుసగుసలు

విజ్ఞాన వీచిక...	...	22
నవ్వుల్ పువ్వుల్	...	23
కొత్త పుస్తకాలు	...	24

కథ ... 18

రేవతి





చాలా విషయాలు తెలుసుకున్నాం

"బీడు జీవితాల ఆనందవనం" ద్వారా చాలా విషయాలు తెలుసుకున్నాం. బాబా ఆమ్టే జీవితం అందరికీ ఆదర్శప్రాయం. లెప్రసీ రోగులకు ఆయన తన సంస్థ ద్వారా ఎన్నో సేవలందించారు. కుష్టు రోగులను చూస్తేనే జడుసు కొని దూరంగా పారిపోయే పరిస్థితు లలో వారిని చేరదీసి వైద్య సహాయం అందించడం ఎంతో గొప్ప విషయం. ఇప్పుడు అటువంటి పరిస్థితులు లేవు. రావు. తొలిసారిగా ఐవిఎఫ్ పద్ధతిలో బిడ్డను సృష్టించడంలో ప్రధాన భూమిక పోషించిన కాట్రగడ్డ అనురాధ గారిని ఈవారం అతిథిగా పరిచయం చేసినందుకు ధన్యవాదాలు.

టి. శ్రీరామమూర్తి, గాజువాక.

నిజంగా మంచి పుస్తకం

జనవరి 27 ఆదివారం అనుబంధంలో నిజంగానే ఓ మంచి పుస్తకాన్ని పరిచయం చేసిన స్నేహకు అభినందనలు. రాష్ట్రంలోని రాజకీయపరిణామాలను అర్థం చేసుకోవడానికి ఈ పుస్తకం బాగా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా వంటల గురించి చెప్పుకోవాలి. మా ఇళ్ల దగ్గర ఆడవాళ్లు వంటలపేజీని తప్పనిసరిగా చూస్తారు. మూడవ రంగుల పేజీలో ఇస్తున్న తమాషా విషయాలు బాగుంటున్నాయి. మొహాన్ని రకరకాలుగా మార్చే వ్యక్తిని చూసి అందరం ఒకటే నవ్వుకున్నాం అనుకోండి. చివరి పేజీని పిల్లలకోసం ఇస్తున్నందుకు చాలా సంతోషం. ఎందుకంటే రంగుల పేజీని చిన్నారులకు ఇవ్వడం పండుగే కదా.

ఎం. విశ్వేశ్వరరావు, నల్గొండ.

విచిత్రం

చెగోడీలు బాగుంటాయి. ఆమ్టే జీవితం ధన్యం. అందరికి, అటువంటి సేవ తరముగాదు. స్వర్ణలత అంచెలంచెల పాటల తరంగం అద్భుతం. మొహాన్ని చిత్రవిచిత్రంగా మార్చే మనిషి గురించి ఇవ్వడం నిజంగా విచిత్రమే. 1.5 కోట్ల మంది గుడ్డివారా? ప్రపంచీకరణ నేపథ్యంలో నేటి యువత విదేశీ సంస్కృతిలోని చెడును స్వీకరిస్తోందన్న అక్కినేని కుటుంబరావు మాట నిజం. విలువలతో కూడిన సినిమా తీస్తాననడం బాగుంది. అందెశ్రీ సామాజిక కార్యకర్త అనాలి. ఆరోగ్యం పేజీలో కణ పరీక్ష అవసరం గురించి చెప్పారు. సేమ్యా ఉప్మా వేడిగా ఉంటే బాగుంటుంది.

వాస్తు రామచంద్ర,
రాంజీనగర్, నెల్లూరు.

ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలో వూళ్ల విశ్వనాథ స్వామి గారి కథ (దండోరా) చాలా బాగుంది. ఇలాంటి పల్లెటూర్లో కొంతమంది దొరలు పేదోళ్ల కడుపు కొడుతున్నారు. పనివాళ్ళను చులకనగా చూస్తున్నారు. గురవయ్య, గిరీశం మాష్టార్ల లాంటివారు ఉన్నంత వరకు పేదవాడికి అన్యాయం జరగదు. ఇలాంటి రంగడు ఉంటే ప్రతి పల్లెటూళ్లో దొరలు, బడాబాబుల ఆట కట్టినట్టే. ఈ కథ చాలా చక్కగా వివరించినందుకు వూళ్ల విశ్వనాథస్వామి గార్కి అభినందనలు. అలాగే ఇంకా మంచి కథలు సీరియల్స్ పాఠకులకు, అభిమానులకు పరిచయం చెయ్యాలని కోరుకుంటున్నాము.

అనుపోజు సత్యనాగరాజు,
రాజీవ్‌నగర్, విజయనగరం.

జోక్స్ ఇంకా నవ్వించాలి

ఇప్పటికైనా జోక్స్ ప్రాధాన్యతను గుర్తించి వారం వారం పెడుతున్నారు. చాలా సంతోషం. కానీ ఇంకా ఎక్కువగా ఇవ్వాలి. వాటికోసం ప్రతి వారం పూర్తిపేజీని కేటాయిస్తే బాగుంటుంది. జోక్స్‌కు బొమ్మలు పెడితే ఇంకా నవ్వొస్తుంది. ఆరోగ్యం పేజీలో ఇస్తున్న అంశాలు ఉపయోగకరంగా వుంటున్నాయి. యూత్‌కు సంబంధించిన సమస్యలను ఇస్తే బాగుంటుందికదా. ఆలోచిస్తారని



ఆశిస్తున్నాం.

జె. సుధాకరరావు,
విజయవాడ.

ఆమ్టే జీవితం ఆదర్శప్రాయం

కుష్టు వ్యాధిగ్రస్థుడిని ఇంటికి తీసుకొచ్చిన బాబా ఆమ్టే నిజంగా గొప్ప వ్యక్తి. మొదట ఆకతాయిగా వున్నా తర్వాత కుష్టువ్యాధిగ్రస్థులకు ఆయన చేసిన సేవలు మరువలేనివి. ఆయన ఈ విషయంలో ఆదర్శప్రాయుడు. అసలు అలాంటి వారు ఈరోజుల్లో ఎందరు వుంటున్నారు చెప్పండి! అలాంటి ఆమ్టేని ఈ వారం కవర్ స్టోరీలో పరిచయం చేయడం బాగుంది. ఇలాంటి ఆదర్శప్రాయుల గురించి కవర్‌స్టోరీలు మరిన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాం. రంగుల్లో వస్తున్న చివరి పేజీని పిల్లలు ఇష్టపడుతున్నారు.

ఎం. ఉదయ్,
పి. పద్మ, లక్ష్మీనగర్,
మెదక్.

ఆహ్వానం

మీరు జోక్స్ బాగా వేస్తారా! వాటిని విన్న మీ స్నేహితులు, సహోద్యోగులు, ఇరుగుపొరుగు పడీపడీ నవ్వుతారా! మరైతే ఇంకా ఆలోచిస్తున్నారేంటండీ బాబూ. మా పాఠకులను కూడా మీ జోక్స్‌తో కడుపుబ్బా నవ్విం చండి. గిలిగింతలు పెట్టండి. మీరు రుచికరమైన వంటలు, అల్పాహారాలు, పానీయాలు... చేస్తుంటారా. వెజ్, నాన్ వెజ్ కూరలు వెరైటీగా చేస్తుంటారా. వెంటనే ఓ కాగితం, పెన్నూ తీసుకోండి. మీరు మాకు పంపదలచుకున్న వంటకానికి కావాల్సిన పదార్థాలు, కొలతలు, వండే విధానం వివరంగా రాసి మాకు పంపండి. ప్రచురిస్తాం.

మా చిరునామా: ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి,
స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్-20.

ఆరోగ్యం

డాక్టర్ టి.శంకర్,
దంత వైద్య నిపుణులు,
హైదరాబాద్.
ఫోన్ : 9441333906



శాశ్వత దంతాలు బయటకు రాకుండా మొండికేస్తే...

దంత వైద్యంలో చిన్న శస్త్ర చికిత్సల జాబితాలో చేర్చిన వాటిలో ఓపర్ క్యులెక్టమి ఒకటి. ఇది చిన్న శస్త్ర చికిత్స అయినప్పటికీ ఒక్కోసారి రోగికి కాస్త ఇబ్బందిగానే ఉంటుంది. శస్త్ర చికిత్స గురించి పూర్తిగా తెలుసుకుంటే ఎలాంటి భయాలు చోటు చేసుకోవు.

పళ్లు వ్యాధిగ్రస్తమైనప్పుడు మాత్రమే రోగులు అనేక బాధలకు గురవుతారు. వ్యాధి బారిన పడకుండానే కొన్ని సార్లు దంతాలు విపరీతమైన బాధను కలుగజేస్తాయి. దంతాలకు సంబంధించిన వ్యాధులు రావడానికి నోటి అపరిశుభ్రతే కారణం. ఇదేకాక వ్యాధులు లేని దంతాలు చిగురు నుండి పైకి పొడుచుకు వచ్చే సందర్భంలో విపరీతమైన నొప్పిని పుట్టిస్తాయి.

ఆర్నెల్ల వయసు నుంచి పాలపళ్లు రావడం మొదలవుతుంది. ఆరు సంవత్సరాలు దాటిన తర్వాత కూడా పళ్లు రాకపోతే ఎక్స్‌రే తీయించాలి. ఇందులో పన్ను ఎముకలో ఉందని తెలుస్తుంది. శస్త్ర చికిత్స ద్వారా పంటిని బయటకు తీసుకురావచ్చు.

అంతే కాకుండా పాలపళ్లు వూడిపోయి శాశ్వత దంతాలు వచ్చే సమయంలో అప్పుడప్పుడు ఈ శస్త్ర చికిత్స అవసరం అవుతుంది. ముఖ్యంగా పైదవడకు సంబంధించిన మొదటి కొరుకుడు (లోపలి వైపు) దంతం వల్ల ఒక్కోసారి పాలపన్ను ఊడిపోతుంది. దీంతో దీనికి చెందిన స్థిర దంతం పైకి రాదు. ఆ పంటి పైభాగం మీద ఉండే చిగురు దళసరిగా ఉండడటమే దీనికి ముఖ్య కారణం. శస్త్ర చికిత్స ద్వారా ఆ చిగురును తొలగించిన వెంటనే పన్ను బయటికి వస్తుంది. అన్నిటికి మించి కింది దవడలో మూడో విసురుడు దంతం చేసే ఆగడం. దీన్నే జ్ఞాన దంతం అంటారు. సాధారణంగా ఈ దంతం 17 నుంచి 21 సంవత్సరాల మధ్య వయస్సులో వస్తుంది. కొంత మందిలో ఈ పన్ను దవడలో నుండి కేవలం పంటి పైభాగం కనిపిస్తూ, పైకి రాకుండా ఆగిపోతుంది. అదే ప్రాంతంలో పంటిని శుభ్రం చేయడం అతికష్టమైన ప్రక్రియ. అందుకని రెండో దంతం చివరి భాగంలో 'గార' ఎక్కువగా పేరుకుని చిగురు వ్యాధి రావడానికి తోడ్పడుతుంది. రెండవ విసురుడు దంతం ద్వారా చిగురు ఏర్పడుతుంది. దీనికి వ్యాధి తోడౌతుంది. ఫలితంగా మొలిచే కొత్త పన్ను చుట్టూ ఉండే చిగురు వాచి ఆ ప్రాంతం అంతా ఎర్రగా తయారవుతుంది. బుగ్గ కూడా వాచి విపరీతమైన బాధ కలుగుతుంది.

ఒక్కోసారి జ్వరం కూడా వస్తుంది. అన్నం తినలేని పరిస్థితి కలుగుతుంది. దీన్ని నిర్లక్ష్యం చేస్తే వ్యాధి మరింతగా ముదిరి నోరు పూర్తిగా మూసుకుపోయే ప్రమాదముంది.

ఈ పరిస్థితి నుంచి తాత్కాలికంగా ఉపశమనానికి మందులు తీసుకోవాలి. కొద్ది వారాలయ్యక పరిస్థితి మళ్లీ మొదటికొస్తుంది. మళ్లీ మళ్లీ ఇది రాకుండా ఓపర్ క్యులెక్టమి చేయించుకోవాలి.

ఎలా చేస్తారు ?

ఏ శస్త్ర చికిత్సకైనా ప్రాథమికంగా రక్త, మూత్ర పరీక్షలు చేస్తారు. వీటి ఫలితాలు సాధారణంగా ఉంటే శస్త్ర చికిత్స ప్రారంభిస్తారు. మొదట మెదడు నుంచి దవడకు సరఫరా అయ్యే నరానికి మత్తు ఇంజక్షన్ ఇస్తారు. దీంతో ఆ భాగం మొద్దుబారిపోతుంది.

పంటి చుట్టూ ఉండే చిగురును జాగ్రత్తగా కత్తిరిస్తారు. ఒక ప్రత్యేకమైన మందును పంటి చుట్టూ పూస్తారు. కొంత సమయానికి ఈ మందు గట్టిపడి బ్యాండేజిలాగా పనిచేస్తుంది. వారం రోజుల్లో పుండు పూర్తిగా మానుతుంది. తర్వాత ఏ రకమైన ఇబ్బందులు వుండవు.

90 శాతం మందిలో చికిత్స వల్ల దవడలోని మూడో విసురుడు దంతానికి సంబంధించి బాధ పోతుంది. కొన్ని కేసుల్లో మళ్లీ నొప్పి వస్తే ఆ పంటిని తీసేయాల్సి వస్తుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

దంత వైద్యుని సలహా ప్రకారం జాగ్రత్తలన్నీ కచ్చితంగా పాటించాలి. ముఖ్యంగా శస్త్ర చికిత్స జరిగిన రోజు ఆహారం తీసుకోకూడదు. నీళ్లతో పుక్కిలించకూడదు.

పంటి మీదికి నీరు చేరడం వల్ల పంటి చుట్టూ పెట్టిన మందు కరిగే ప్రమాదముంది. దీంతో మళ్లీ వ్యాధి మొదటికొచ్చే అవకాశముంది.

మంచు ముక్కలు గుడ్డలో చుట్టి బుగ్గన నాలుగైదు సార్లు పెట్టుకుంటే వాపు రాకుండా ఉంటుంది.

కొంత మందిలో నాలుగైదు సార్లు ఆహారం తీసుకోలేని పరిస్థితి ఏర్పడొచ్చు. అలాంటి వారు బలవర్ధకమైన ఆహార పానీయాలను, పళ్ల రసాలను తీసుకోవడం మంచిది.

❊

కథా నిలయం
శ్రీకాకుళం

గులాబీల గుసగుసలు

కాకర్లమూడి విజయ్

చరిత్ర, సాహిత్యం, కవిత్వం, సంగీతం వంటి ఏ ప్రక్రియలోనైనా గులాబీ పువ్వుకి ఉన్న స్థానం బహుశా మరే పుష్పానికీ దక్కలేదంటే ఆశ్చర్యం లేదు. శాఫో అనే గ్రీకు కవయిత్రికి గులాబి పువ్వులా మరే పువ్వూ అందంగా కనిపించలేదు. అందుకే ఆవిడ గులాబికి 'పువ్వులలో రాణి' అని కితాబిచ్చింది. ఈ గులాబి మనిషి కంటే ముందే పుట్టిందనేందుకు నిదర్శనాలున్నాయి. ముప్పై అయిదు మిలియన్ల సంవత్సరాల క్రితం గులాబీ శిలాజాలు ఈ పువ్వు ప్రాచీనతను చెబుతున్నాయి. ఏ నాగరికతలో అయినా, ప్రతి మనిషి ఇష్టపడిన... పెంచడానికి కష్టపడిన... పువ్వు ఈ గులాబీయే. మంచు యుగాన్నీ, వరదల్నీ, కాటకాల్నీ తట్టుకుని నిలబడి, తరతరాలుగా మురిపిస్తున్న గులాబి అందం అపూర్వం, అపురూపం.

గులాబీకి ఊయల ఊపింది ఆసియా సంస్కృతే అంటారు. సంస్కృత సాహిత్యంలో గులాబీని శమంతిక, అతిమంజుల, తరుణి ఇత్యాది పేర్లతో పిలిచేవారని ఉంది. అయిదవ శతాబ్దంలో చైనాలో గులాబీల గురించి ఏకంగా 600 గ్రంథాలే ఉండేవట. అయిదువేల సంవత్సరాలకంటే పూర్వం ఆసియాలో గులాబీల పెంపకం సాగేదనడానికి ఆధారాలున్నాయి. అప్పటి నుండి అనేకానేక కథలలో, కావ్యాలలో, రోజువారి కార్యక్రమాలలో, ప్రత్యేక సందర్భాలలో... ఇలా ప్రతి చోటా గులాబీకి ఒక ప్రత్యేక స్థానం ఇస్తున్నాం. ఈనాటికీ అదే పరిస్థితి

ఎన్నెన్ని రంగులో...

పూలలోకెల్లా అత్యంత అందమైనది గులాబీ. సౌందర్యానికీ, సౌకుమార్యానికీ, సున్నితత్వానికి దర్పణం అది. అసలు గులాబీ అనగానే మనకి 'పింక్' రంగు గుర్తుకు వస్తుంది. అందుకేనేమో ఆ రంగుకే గులాబీ రంగు అని పేరు కూడా పెట్టేసుకున్నాం. కానీ గులాబీ కేవలం 'గులాబీ' రంగులోనే కాకుండా ఎరుపు, పసుపు, నారింజ, తెలుపు రంగులలో అనేక ఛాయలలో ఉంటాయి. నలుపు, నీలం గులాబీలను సహజంగా చూడాలన్న కోరిక తీరని మానవుడు తనకు తెలిసిన సాంకేతిక పరిజ్ఞానంతో ఆ రంగుల్ని సృష్టించాడు కూడా. కానీ అవి విస్తృతం కాలేదు. అయితే లేత వంకాయ రంగు (రంగు లేతది)లో గులాబీ మాత్రం కాస్త విస్తారంగానే పూస్తోంది. అసంభవం అనుకునే నలుపు, నీలం గులాబీని సృష్టించే దిశలో మనం పచ్చ, వెండి రంగుల్లో కూడా వాటిని పూయించ చేశాం. గులాబీలకు సంబంధించి అనేక రకాల ప్రయోగాలు చేసి 5-6 వేల కొత్త రకాలను సృష్టించాం. వాటిలో ఒక అంగుళం కంటే తక్కువ వుండే పూల నుండి అర అడుగు పొడవుండే భారీ గులాబీల వరకూ ఉన్నాయి. ఇక రంగుల సంగతైతే చెప్పలేం. గులాబీ మొక్కల్లోనూ విపరీతమైన శ్రేణి కనిపిస్తుంది. ఆరు అంగుళాలల ఎత్తుండే పొట్టి జాతి మొక్క నుండి 30 అడుగుల పైబడి పాకే 'తీగలు', పది అడుగుల వరకు పెరిగే 'చెట్లు' తయారయ్యాయి. ఈ క్రమంలో 'అసలు' మొదటి మొక్క ఏరకమైనదో తెలీకుండా పోయింది.

ఈ రకం 'సంకరం' చైనాలో ప్రారంభమైందని అంటారు. చైనా రకాల్ని ... యూరోపియన్ రకాల్నీ సంకరం చేసి ప్రస్తుతం ఉన్న 'ఆధునిక' గులాబీ రకాల్ని రూపొందించారని చెబుతారు. ఈనాటికీ కొత్త రకాల గులాబీలను రూపొందించేందుకు అటు నిపుణులు, ఇటు ఔత్సాహికులు ప్రయత్నిస్తూనే వున్నారు.

ప్యార్ కా నిశానీ

ఈజిప్టు రాణి క్లియోపాత్రా కాలం నుంచి ప్రేమకు చిహ్నంగా గులాబీలు రాణిస్తున్నాయి. అంతకు పూర్వం పురాణాల్లో కూడా ఈ ప్రస్తావన ఉంది. తన ప్రియుడైన ఆంథొనీని స్వాగతించడానికి మోకాళ్ల ఎత్తు గులాబీ రేకల్ని పరిచిందట క్లియోపాత్రా. కానీ ఈనాటి ప్రేమికులకు ఒకే ఒక్క గులాబి మొగ్గ చాలు పుంఖానుపుంఖాల ప్రేమ కబుర్లు తెలియజేయడానికి. బహుశా అతి సున్నితమైన, అతి విస్తారమైన ప్రేమ భావాన్ని తెలియచేసేందుకు మరే పువ్వూ గులాబీకి సాటిరాదేమో. అరవిరిసిన ఎర్ర గులాబీ మొగ్గ అప్పుడే మొగ్గ తొడుగుతున్న ప్రేమని సూచిస్తే, వాడిన మొగ్గ తగ్గిన, క్షీణించిన ప్రేమకి సంకేతం. అందుకే కాబోలు ప్రేమికుల దినోత్సవం నాడు ప్రపంచ వ్యాప్తంగా గులాబీల అమ్మకం జోరందుకుంటుంది. ఆ తరువాత ప్రముఖమైన రోజు మదర్స్ డే. ఆ రోజూ గులాబీల అమ్మకం అధికంగా ఉంటుందట. కానీ కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు వచ్చాక గులాబీలు ప్రత్యక్షంగా ఇచ్చిపుచ్చుకోవడం తగ్గుముఖం పట్టిందని గణాంకాలు సూచిస్తున్నాయి. ఎంత డిజిటల్ ప్రేమలైనా, గులాబీ బొమ్మ మాత్రం మాసిపోలేదు!

ఎన్నో ప్రయోజనాలున్నాయ్

గులాబి వల్ల అనేక ప్రయోజనాలు కూడా ఉన్నాయి. వైద్యపరంగా గులాబీకి చాలా ప్రాముఖ్యం ఉంది. పంచదార, గులాబీ రేకులు సమపాళ్లలో కలిపి చేసిన గుల్‌ఖండ్ మంచి విరేచన కారిగా పని చేస్తుంది. గులాబీ పూచి, వాడి రాలిపోయిన తరువాత చిన్న బుడిపెలా మిగిలిపోయే

కాయల్లో (హిప్‌లు) నిమ్మ, నారింజ కంటే కనీసం పది రెట్లు ఎక్కువ 'విటమిన్ సి' వుంటుంది. ముఖాన్ని కాంతి వంతంగా చేస్తూ పొడి మచ్చల్ని తొలగించడానికి గులాబీ రేకల్ని వాడతారు. గులాబీ రేకలతో టీ చేసుకొని తాగితే జలుబు, దగ్గులకు ఉపశమనం కలుగుతుంది. శరీరాన్ని, మనసును నెమ్మదిగా చేయడానికి గులాబీ తైలంతో మర్దనాలు చేస్తారు.

ఇవేవీ కాకపోయినా, ఇంటి ఆవరణలో గులాబీ మొక్కల్ని పెంచుకోవడం ఒక అలవాటుగా మారింది. స్థలం తక్కువవున్నాగానీ కుండీలలో గులాబీలను పెంచడానికైనా ఇష్టపడటం వాటి పట్ల మనకున్న ఇష్టాన్ని తెలియజేస్తుంది.

'గులాబీని ఆ ఆ పేరుతో కాకుండా మరో పేరుతో పిలిస్తే మాత్రం అది గులాబీ కాకుండా పోతుందా?' అని షేక్‌స్పియర్ అడిగినా, ప్రస్తుతం వందలాది పేర్లతో గులాబీలు చలామణీ అవుతున్నాయి. అయినా సరే - గులాబీ అనగానే కళ్ల ముందు కదలాడే మృదువైన రేకలు, లేత పరిమళం గులాబీకి మనల్ని గులాంలను చేస్తాయి.

అవినాభావ సంబంధం

స్త్రీ పురుషుల మధ్య ప్రేమకి ఒక విశేష స్థానం ఉంటే, ఆ ప్రేమలో మరింత ప్రత్యేక స్థానం పొందింది గులాబీ.

గులాబీకి ప్రేమకీ అవినాభావ సంబంధం ఉంది. నచ్చిన వారికీ, మనసు మెచ్చిన వారికీ భావాలను ప్రత్యేకించి, 'ప్రేమ ఉంది' అన్న పదాలను పలకకుండానే తెలుసుకోగల భాష గులాబీ. ప్రపంచ వ్యాప్తంగా ప్రేమకు చిహ్నం గులాబీ. ప్రేమికుల మధ్య భాషతో అవసరం లేని వారధిగా ఉంటోంది. వందలాది రంగుల గులాబీలున్నా అరవిరిసిన ఎర్ర గులాబీకి స్థలం లేని మనసేది? అదేమిటో గానీ చాలా పూలు పూర్తిగా విచ్చుకుంటేనే వాటి అందం పసందుగా ఉంటుంది. - గులాబీ మాత్రం ముగ్ధగా ఉన్నప్పుడూ ముద్దొస్తుంది.

ముల్లును మరవొద్దు

గులాబీ మొక్కలో పువ్వు కాకుండా మరో ప్రత్యేకత కూడా ఉంది. అదే ముల్లు. పువ్వు ఎంత సున్నితమో ముల్లు తాలుకు నొప్పి అంత బాధాకరం. పువ్వు తీపి అనుభూతిని మిగిలిస్తే ముల్లు తీపుతో సలుపుతూ ఉంటుంది.

గులాబీ భాష

పూలకీ, మానవ అనుభూతులకీ, భావోద్వేగాలకీ సంబంధం ఉంది. ఈ పూల భాష పదిహేనవ శతాబ్దంలో పర్షియాలో ఆవిర్భవించింది. అది 18వ శతాబ్దానికల్లా యూరప్‌కి చేరింది. మరో శతాబ్దానికల్లా ఈ 'భాష' మరింత వివరంగా తయారై పూల గుత్తులను (బొకే) పంపుతూ వాటి ద్వారా మెసేజ్‌లనూ పంపేవాళ్లు. కానీ ప్రత్యేకంగా మరో వివరణ రాయనవసం లేకుండానే, పూల ద్వారానే భావాల్ని వ్యక్తీకరించడం విశేషం. మరో మాట లేకుండా మనుషుల మధ్య చెప్పకోవలసిన మాటల్ని పూలే చెబుతాయి!

ఎరుపు- నిజమైన ప్రేమ, ఐ లవ్ యూ, గౌరవం, ధైర్యం, రొమాన్స్, కంగ్రాట్స్
పసుపు - ఆనందం, సంతోషం, స్వేచ్ఛ, స్నేహం, స్వాగతం, జ్ఞాపకం, అసూయ
గులాబి - ఆనందం, మృదుత్వం, దయ, నమ్మకం
తెలుపు - స్వచ్ఛత, పవిత్రత, అమాయకత్వం, రహస్యం
ముదురు గులాబి - కృతజ్ఞత
నారింజ - ఉత్సుకత, ఊహ
ఎరుపు... పసుపు మిశ్రమం- సంతోషం
ముదురు గోధుమ... ఎరుపు- అందం
ఎరుపు... తెలుపు - ఐకమత్యం
లేతపసుపు... పచ్చ - కోరిక

అయినా సరే గులాబీల సోయగానికి సొమ్మసిల్లని సఖులెవరు? అందుకే ఎర్ర గులాబీ ఎక్కడ ఉన్నా ఎదలోని సొదలను ఎదనున్న వారికి ఎరక పరిచే సాధనం కాదనం.

చిన్ని పలకరింపుకు చిట్టి గులాబీ

ఎవర్నైనా పలకరించడానికి వెళ్లేటపుడు పళ్లూ, పూలూ తీసుకెళ్ళడం సంప్రదాయంగా వస్తోంది. పళ్ళ సంగతి పక్కన బెడితే పూలు, పూలదండలు కూడా కాగల కార్యాన్ని సక్రమంగా నిర్వర్తిస్తాయని అంటారు. పూలలో గులాబీలుంటే ఆ దండ విలువే వేరు. నిజానికి బొకేలలోనూ, దండల్లోనూ గులాబీలుంటే వాటి ధర కూడా అధికమే.

ప్రాచీన కాలంలో గ్రీకులూ, రోమన్లూ, గులాబీలను చాలా విలువైన వాటిగా ఎంచేవాళ్ళు. స్నానపు తొట్టెల్లో గులాబీ రేకల్ని చల్లుకోవడం, పడకపై రేకల్ని పరచడం ధనికులలో ఎక్కువగా ఉండే అలవాటట. సౌఖ్యానికీ, సౌకర్యానికీ గుర్తుగా గులాబీలను వాడే స్థోమత వారికే ఉండేదట.

పదిహేడవ శతాబ్దంలో గులాబీలను 'డబ్బు'గా వాడేవాళ్ళు. అప్పట్లో వాటికంత విలువ ఉండేది కానీ పద్దెనిమిదవ శతాబ్దంలో చైనా నుండి యూరప్‌కి వచ్చిన గులాబీలు సామాన్యులకి అందుబాటులోకి వచ్చాయి.

గులాబీ అత్తరు

గులాబీలకు సున్నితమైన రేకలే కాకుండా అంతే సున్నితమైన పరిమళమూ ఉంటుంది. ఆ ప్రత్యేక పరిమళం హైబ్రీడ్ పూలలో తగ్గిపోయినా ఇంకా కొన్ని జాతులలో అలాగే నిలిచి ఉంది. గులాబీ రేకలతో 'అత్తరు'నీ, రోజ్‌వాటర్‌ని, తినడానికి ఉపయోగించే గుల్‌ఖండ్‌నీ తయారు చేస్తారు. అత్తరు తయారీ పర్షియాలో ప్రారంభమై అరేబియా, భారతావనికి వ్యాపించింది. ప్రస్తుతం బల్గేరియాలోని రోజ్‌వ్యాలీ నుండి అత్యధిక శాతం అత్తరు ఉత్పత్తి అవుతోంది. ముస్లింల పవిత్ర ప్రదేశమైన మక్కాలోని కాబాని ఏటా గులాబీ నీళ్లతో శుభ్రపరుస్తారు. ఈ నాటి సౌందర్య ప్రక్రియల్లోనూ ముఖానికి రోజ్‌వాటర్ పట్టించడం మామూలే.

ఫ్రాన్స్‌లో రోసా సెంటిఫోలియా అనే రకం రోజా నుండి నూనెని తీస్తారు. కానీ ఇది చాలా కష్టమైన ప్రక్రియ, అందుకే ఆ నూనె విలువైనది. ఒక గ్రాము నూనె తీయ దానికి దాదాపు రెండు వేల పూలు అవసరమౌతాయి మరి. ❋



తెర

'వలస వచ్చిన మహిళలు' అన్న శీర్షికన రాసిన వ్యాసంలో హిమానీ బెనర్జీ సంపన్నదేశమైన కెనడాలో వేలాది మంది పేదలు దుర్భర జీవితం గడుపుతున్న తీరును స్వానుభవంతో హత్తుకు పోయే విధంగా వర్ణించారు. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఇతరులనే గాక స్వదేశీయులనూ కొల్లగొడుతున్నదని ఉదాహరణలు ఇచ్చారు. ఉత్తర అమెరికా స్వేచ్ఛావాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేసిన తర్వాత కెనడాలో సంక్షేమ ఆర్థిక వ్యవస్థ ముక్కలైపోయిందని, తమ విద్యార్థులు కూడా మరెక్కడో జరిగేవాటి బదులు స్వదేశంలో జరుగుతున్నవే రాస్తామంటున్నారని ఆమె అంటారు! వలస వచ్చిన వారిలో మహిళల పరిస్థితి ఇంకా దారుణంగా వుంటోంది.



ప్రపంచీకరణలో మహిళాపర్వం

ప్రపంచీకరణ ప్రభావానికి గురి కాని పార్శ్వ మేదీ ప్రస్తుత కాలంలో లేదనే మాట తరచూ వింటుంటాము. అలాగే సమాజంలో వచ్చే ఏ మార్పు వల్లనైనా ఎక్కువగా కష్టనష్టాలకు గురయ్యేవారు మహిళలనేది కూడా ఎప్పుడూ చెప్పుకునే విషయమే. మరి అలాంటప్పుడు ప్రపంచమంతటినీ ప్రభావితం చేస్తున్న ప్రపంచీకరణ వల్ల వారు అదనంగా ఎలాంటి ప్రభావాలకు గురవుతున్నారు? ఏఏ రూపాలలో ప్రపంచీకరణ మహిళలను దెబ్బ తీస్తున్నది? ఈ ప్రశ్నలకు సమాధానమే "ప్రపంచీకరణ-మహిళలు" అనే ఈ పుస్తకం. జాదవపూర్ విశ్వవిద్యాలయంలోని మహిళాధ్యయన విభాగం సెమినార్‌లో సమర్పించిన పత్రాలతో కూడిన ఈ సంకలనం మాలిని భట్టాచార్య సంపాదకత్వంలో ప్రచురితమైంది. ప్రజాశక్తి బుక్‌హౌస్ దాని తెలుగు అనువాదాన్ని తీసుకొచ్చింది. ప్రపంచ ప్రసిద్ధులైన ఆర్థికవేత్తలు, సామాజిక పరిశీలకులు విస్తృతమైన అధ్యయనంతో రూపొందించిన ఈ పత్రాలు ప్రపంచీకరణలో మహిళల పరిస్థితిని అర్థం చేసుకోవడానికి ఎంతగానో దోహదపడతాయి. మామూలుగా మన దృష్టికి రాని ఎన్నో అంశాలనూ, లోతైన పరిశీలనలనూ ఈ పుస్తకంలో చూడగలుగుతాము.

ఈ పుస్తకంలో మూడు భాగాలున్నాయి. ఆర్థికాంశాలకు సంబంధించిన ప్రథమార్థం "ప్రపంచీకరణ- ప్రభావాలు". ఈ భాగంలో ప్రసిద్ధ ఆర్థిక వేత్తలు ప్రపంచీకరణ ముందు వెనకలు, తదనంతర పరిణామాలను సాధికారికంగా తెలియజేశారు. తొలిగా ప్రచురించిన అమియ కుమార్ బాగ్చి వ్యాసం పేరు "డబ్బున్న మగ మహారాజుల ప్రపంచీకరణ". మహిళలు పేదలు ఎలా వేగుతున్నారన్నది దీని ఉప శీర్షిక. వీటిని బట్టే విషయం సగం అర్థమై పోతుంది. ప్రపంచంలో అన్ని సమాజాలలోనూ, అన్ని మతాలలోనూ మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూశారన్న వాస్తవాన్ని పేర్కొనడంతో బాగ్చి తన వ్యాసం ప్రారంభించారు. వాణిజ్యం, జాతీయ వాదం, రాజ్య నిర్మాణం వంటి అంతర్జాతీయ వ్యవహారాలన్ని మహి ళలపై మిశ్రమ ప్రభావమే ప్రసరించాయి. వాణిజ్య విస్తరణ, పారిశ్రామికీకరణ కూడా అంతే. ఆశ్చర్యకరమైన విషయమేమంటే సాంకేతిక పరిజ్ఞానంలో సాధించిన ప్రగతి ప్రతిదశలోనూ మహిళల ఆధిపత్యాన్ని దెబ్బతీసేందుకే దారితీసింది. తొలి నాటి వ్యవసాయంలో చేత్తో దున్నే అరక స్థానే నాగలి- ఎద్దులు వాడకంలోకి రావడం మగవారి ఆధిపత్యాన్ని పెంచింది! పారిశ్రామిక విప్లవంలోనూ చివరకు మహిళలపై పురుషుల అజమాయిషీ పెరిగింది! ప్రపంచీకరణ అనే సంక్లిష్ట ప్రక్రియలోనూ ఈ ద్వంద్వత్వం కనిపిస్తుంది. వాస్తవానికి చరిత్ర అన్ని దశల్లోనూ ఏదో విధమైన ప్రపంచీకరణ వుంటూనే వుందంటారు బాగ్చి. అయితే 1970ల తర్వాత దాని తీరు తెన్నులు సమూలంగా మారిపోయాయి. కార్మికుల హక్కుల అణచివేత, వేతనాల దిగకోత సర్వసాధారణమైనాయి. ఈ క్రమంలోనే మహిళల అవకాశాలు పెరిగినట్టు సమానత్వం సాధించినట్టు కనిపిస్తున్నా ఇదంతా తగ్గించబడిన జీతాలతో పోల్చినప్పుడేనని గుర్తించాలంటాడాయన.

మరో గొప్ప ఆర్థిక వేత్త అశోక్ మిత్రా " ప్రపంచ వాణిజ్యసంస్థ- మహిళల అభ్యున్నతి' అన్న వ్యాసంలో ప్రపంచీకరణ అసమ న్యాయాన్ని విశ్లేషించారు. ఇది మహిళలకు మరింత అన్యాయం చేస్తున్నదన్నారు. ఈ కాలంలో సెక్స్ టూరిజం వంటి వికృత ధోరణులు పెరిగిపోయి విదేశీ అతిథులకు గ్రామీణ మహిళలు వొళ్లమ్ముకుని బతకవలసి వస్తున్న స్థితిని పేర్కొన్నారు. ఇది భారత దేశాన్ని కూడా చుట్టుముట్టనున్నదని హెచ్చరించారు.

ప్రపంచీకరణ రాజకీయ అర్థశాస్త్రం అన్న రెండవ భాగంలో మొత్తం ఏడు వ్యాసాలున్నాయి. "ప్రపంచీకరణ - ఆహార భద్రత - మహిళలు''(మధురా స్వామినాథన్) , " మహిళా వ్యవసాయ కార్మికులు (ఆశిష్ ఘోష్) , నయా వలస వాదం - ఉపాధి, ఆహార భద్రత (ఉత్సా పట్నాయక్)" అన్న మూడు వ్యాసాలు వ్యవసాయ రంగంపైన, ఆహార భద్రతపైన ప్రపంచీకరణ ప్రభావాన్ని విశ్లేషించాయి. వర్ధమాన దేశాలలో వ్యవసాయ సబ్సిడీలు బలవంతంగా ఎత్తివేయించి తాము మాత్రం కొనసాగించే సంపన్న ప్రపంచం మన రైతాంగాన్ని వ్యవసాయ రంగాన్ని దారుణంగా దెబ్బతీస్తున్నాయనే వాస్తవాన్ని సోదాహరణంగా నిరూపించాయి. ఈ భాగంలోని కొన్ని వ్యాసాలు మహిళల పరిస్థితినే గాక ప్రపంచీకరణ నేపథ్యాన్ని సూక్ష్మంలోనే సునిశితంగా వివరిస్తాయి. 'వైద్యసేవల ప్రైవేటీకరణ' అన్న రమాబారు వ్యాసం ఈ రంగంలో ప్రైవేటు ఆస్పత్రుల పెరుగుదల వల్ల ప్రధానంగా వైద్య సహాయకులుగా పనిచేసే మహిళల జీతభత్యాలు పని పరిస్థితులు ఎలా దిగజారిపోయాయో లెక్కలతో సహా ఇచ్చారు.

'వలస వచ్చిన మహిళలు' అన్న శీర్షికన రాసిన వ్యాసంలో హిమానీ బెనర్జీ సంపన్నదేశమైన కెనడాలో వేలాది మంది పేదలు దుర్భర జీవితం గడుపుతున్న తీరును స్వానుభవంతో హత్తుకు పోయే విధంగా వర్ణించారు. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఇతరులనే గాక స్వదేశీయులనూ కొల్లగొడుతున్నదని ఉదాహరణలు ఇచ్చారు. ఉత్తర అమెరికా స్వేచ్ఛావాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేసిన తర్వాత కెనడాలో సంక్షేమ ఆర్థిక వ్యవస్థ ముక్కలైపోయిందని, తమ విద్యార్థులు కూడా మరెక్కడో జరిగేవాటి బదులు స్వదేశంలో జరుగుతున్నవే రాస్తామంటున్నారని ఆమె అంటారు! వలస వచ్చిన వారిలో మహిళల పరిస్థితి ఇంకా దారుణంగా వుంటోంది. శ్వేతజాతీయ వలసగా వున్న ఈ దేశంలో వెట్టిచాకిరీ, బానిసత్వం కొనసాగుతున్నాయి.

అక్రమ లైంగిక రవాణాపై ఇంద్రాణి సిన్హా రాశారు. ప్రపంచీకరణలో వలసలు అనివార్యమవుతాయనీ, చదువు ప్రత్యేక నైపుణ్యం లేని వారు దోపిడీకి బలిపశువులవుతారనీ చెబుతూ తగు జాగ్రత్తలు తీసుకోకుంటే దేహ వ్యాపారానికి భారతీయ మహిళలే సమిధలయ్యే పరిస్థితి ఇంకా తీవ్రరూపం దాలుస్తుందని హెచ్చరించారు.

సంస్కృతిపై ప్రపంచీకరణ ప్రభావాన్ని విశ్లేషించే మూడవ భాగం అన్నిటికన్నా ఆసక్తికరమైందే గాక అవసరమైంది కూడా. ఇందులోని తొలి వ్యాసం "అంతర్జాతీయత-స్థానికతలో నీలాంజని గుప్త సౌందర్య దృష్టి మొదలు సామాజిక చైతన్యం వరకూ ప్రతిదీ ప్రపంచీకరణ దెబ్బతో ఎలా తలకిందులుగా మారిపోతున్నదీ కళ్లకు కట్టినట్టు వివరించారు. హాలీవుడ్ మోడల్ గర్ల్ సందీ క్రాఫ్ట్‌కి మన 'బస్తీ మే రాధా' చిత్ర కథానాయికకు మధ్య తేడా ఏమిటో చెప్పండంటూ ముగింపులో వేసే ప్రశ్నకు ఈ వ్యాసమే సమాధానం! ఆ రెంటి మధ్య ఆ తేడాను చెరిపేయడమే ప్రపంచీకరణ బేహారుల లక్ష్యమని నీలాంజని అనేక సినిమా కథలు, అడ్వర్టయిజ్‌మెంట్లు, పాటల క్యాసెట్ల ఆధారంగా నిరూపించారు. ఎంత ఆధునికంగా వున్నా సంప్రదాయ విలువలకు ప్రతీకలుగానే నాయికలను చిత్రిస్తున్నారు. మరో వంక వేషభాషలు, ఆశలు, అభిరుచులూ అన్నీ వినిమయ సంస్కృతిని ఆకాశానికెత్తేవిగా వుంటాయి. జెండర్ సంబంధాల మీద రాజకీయ ఆర్థిక పోరాటం చేయడం కన్నా స్థానిక సంప్రదాయ విలువలకు కట్టుబడి వుండాలంటూనే విశ్వ వినిమయ సంస్కృతిని చెప్పే ఈ వైరుధ్యంలోనే వాస్తవానికి ప్రపంచీకరణ సారాంశం దాగి వుంది అంటారు రచయిత్రి. అసంకల్పిత ప్రజాదరణ అన్న వ్యాసంలో రంగన్ చక్రవర్తి 90వ దశకంలో కోల్‌కతాలో మహిళలు పురుష గాత్రానికి లోనైన వైనాన్ని విశ్లేషిస్తారు. నచికేతుడు అనే పాటగాడి రికార్డుల ఆధారంగా ఆమె అనేక గుణపాఠాలు తీశారు. ఈ పద్ధతిలో పురుషాహంకార ధోరణులు, మహిళలను విస్మరించే పోకడలు వున్నా ఆవేశం, గత మృతసంప్రదాయాల ధిక్కారం మహిళలను ఆకర్షించుతాయని చెప్పారు. వినిమయ సంస్కృతిని మొత్తంగా కొట్టిపారేసే బదులు మంచిచెడులను బేరీజు వేసుకుని తీర్పునివ్వాలంటారు చక్రవర్తి.

యే దిల్ మాంగే మోర్ (ఈ దాహం తీరనిది) అనే పెద్ద వ్యాసంలో ఈప్సితా చందా ప్రంచీకరణ శకంలో పత్రికలలో చర్చకు లభించే అవకాశాలను వేదికలను మహిళలు మరింతగా ఉపయోగించుకోవడానికి స్త్రీవాద వుద్యమాలకు అభ్యంతరం వుండకూడదని అభిప్రాయపడ్డారు. నిషిద్ధాంశాలు ప్రస్తావించడానికి తర్కించడానికి ప్రయత్నం జరగాలని, వాటిని బట్టి మంచి చెడ్డలు నిర్ధారించుకోవాలని సూచించారు. వాణిజ్య ప్రకటనలపై వ్యాసం రాసిన అర్పిగా గుహ రాకూర్తా వీటిలో మహిళల చిత్రణను సమగ్రంగా పరిశీలించి భారతీయ మహిళ ప్రపంచీకృత ఇమేజి ఎలా వుందో తెలియజేశారు. భార్యలను కేవలం అందానికి గృహ సేవలకు పరిమితం చేస్తున్న తీరును చెప్పారు. కలల ఉత్పత్తి కూడా ప్రపంచీకరణ ప్రకారమే నడుస్తుందన్నారు. 'కారులో షికారుకెళ్లే పాలబుగ్గల పడుచూ దానా' అన్న వ్యాసంలో మిహిర్‌భట్టాచార్య ఆధునికతకు రిహార్సల్‌గా జరుగుతున్న అందాల పోటీలలో సౌందర్య హింసపై విశ్లేషణాత్మకంగా అందించారు. పురాతన కాలంలో వీటిపై తిరుగుబాటు చేసిన చారులతలు ఇప్పుడూ వుంటారని హెచ్చరించారు. మాలినీ భట్టాచార్య ఆఖరి వ్యాసంలో ప్రపంచీకరణ హడావుడిలో గ్రామీణ మహిళా కళాకారులు ఏవిధంగా అణగారిపోతున్నారో చెప్పారు.

ఈ సంకలనం చూసిన తర్వాత మహిళలపై అణచివేత, వివక్ష ఎన్ని రకాలుగా వుందో తెలుసుకుని ఆశ్చర్యపోతాం. ఆగ్రహిస్తాం.

ప్రపంచీకరణమహిళలు
ఎడిటర్: మాలిని భట్టాచార్య,
తెలుగు: సత్యరంజన్, వెల:100/, పేజీలు:204,
ప్రతులకు:ప్రజాశక్తి బుక్‌హౌస్,
1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్.

కవిత్వమ్

కథా నిలయం

నిలిచిన స్వప్నం!

స్వప్నాల గూడులోంచి
స్వచ్ఛమైన ప్రపంచానికి
చేరుకోవాలని,
మనసిచ్చిన నన్ను
మనిషిగానే చూడమని
మాటల మంత్రాలతో
నన్ను మరచి పోవద్దని
మంధార మకరందాలు
పూయించాలని
మరో జన్మకైనా
సరిపోని....
ప్రేమమయి ఉండాలని
మనసా-వాచా-కర్మణా
నీవే నా సొంతమని
ఆవేశాల కడలిలో
అనుభవాల ఎత్తులో
మంచు పొగల తెరలో
మాసిపోరాదని
మల్లె లాంటి మనసు
నొప్పించ రాదని
చిలిపి నయనాల హొయలతో
అంతు చిక్కని
ఆమని హృదయాన్ని
అమృతం కన్న మిన్నగా అందుకోవాలని
ఆనందించాలని
అంపశయ్య నైనా
ఆశ్రయిస్తానని
ఆదమరచి హాయిగా
నిద్రిస్తానని
చిత్తశుద్ధితో
చిట్ట చివరిగా
చింతలన్నీ వీడి
నీ చేరువౌతానని
చెరసాల కన్న మిన్న అయిన
బాహు బంధాలలో
బంధించాలని
బాహ్య ప్రపంచాన్ని
మరచి
అంతర్ జలంలా
అంతరించాలని
అంటోంది నా మనసు
వింటోంది నా హృది.

- గత్తం వెంకటేశ్వర రావు

మూలం : బరీ మై హార్ట్ ఎట్ ఉండెడ్ నీ (డీ బ్రౌన్)

తెలుగు సేత: **ముక్తవరం పార్థసారథి**

జరిగినకథ:
జాక్‌ను అమితంగా బాధించిన విషయమేమిటంటే - తెల్లవాళ్లకు లొంగిపోయిన వీళ్లే తనను 'పిరికి పంద' అంటూ గేలి చేశారానాడు. వీళ్ల సాధింపులు భరించలేకే తను కాంచీని చంపుతానని వాగ్దానం చేశాడు. లొంగిపోయినా ఎవరూ తనను బందీగా అంగీకరించరు. 'కాంచీ' హంతకుడికి ఉరిశిక్ష తప్పదని అందరికీ తెలుసు. ఉరితాటి మీద వెళ్లాడటం కన్నా తుపాకీ గుండుకు ఎదురొడ్డి నిలవటం వీర లక్షణం. చేతిలో తుపాకీతో చావటం తన చివరి కోరికన్నాడు.

కికింగ్ బర్డ్

(39వ భాగం)

అతని బాధ చూడలేక, జనరల్ డేవిస్ జాక్‌ను వురి తీయాలనుకున్నాడు. కాని వాషింగ్టన్‌లో వార్ డిపార్ట్‌మెంట్ వాళ్ళు విచారణ జరపాలన్నారు. 1873, జులైలో, ఫోర్ట్ క్లామత్‌లో కోర్టు ఏర్పాటు చేశారు. కెప్టెన్ జాక్, స్కాంచిన్ జాన్, బోస్టన్ చార్లీ మీద హత్యానేరం మోపారు. మాడాక్స్ వైపు వాదించటానికి లాయర్ లేడు. సాక్షుల క్రాస్ ఎగ్జామినేషన్‌కు మాత్రం వాళ్లకు అనుమతిచ్చారు. అయినా, దాని వల్ల పెద్ద ప్రయోజనం ఉండదు. ఇంగ్లీషు అర్థం చేసుకోగలిగిన ఇండియన్లు చాలా అరుదు. విచారణ జరుగుతున్నప్పుడే కోర్టు బయట ఉరికంబం సిద్ధం చేసి ఉంచారు. అంటే తీర్పు గురించి ఎవరికీ సందేహం లేదు.

కెప్టెన్ జాక్‌కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పిన వాళ్లలో హుకర్ జిం ప్రభృతులు ఉన్నారు. తమ తెగకు ద్రోహం చేసినందుకు ప్రభుత్వం వీళ్లకు స్వేచ్ఛను ప్రసాదించటమే గాక, విలువైన బహుమతులు కూడా ఇచ్చింది.

ప్రాసిక్యూషన్ ప్రశ్నల తర్వాత వాళ్లని తిరిగి క్రాస్ ఎగ్జామినేషన్ చెయ్యటానికి నిరాకరించాడు జాక్. అయినప్పటికీ, విచారణ ఆఖరులో ఇచ్చిన కోర్ట్ రూం వుపన్యాసంలో (ఫ్రాంక్ రిడిల్ అనువదించాడు) "యుద్ధానికీ, కాంచీ హత్యకూ ప్రోత్సహించింది హుకర్ జిం. నా జీవితం ముగిసింది. అయినా నన్నోడించింది తెల్లవాళ్లు కాదు. నా సోదరులు -మాడాక్స్ తెగవాళ్లే" అంటూ రోదించాడు.

అక్టోబర్ 3 నాడు కెప్టెన్ జాక్‌ను వురితీశారు. శవాన్ని సమాధి చేసిన రాత్రే దాన్ని రహస్యంగా వెలికితీసి ఎంబామ్ చేసి (కుళ్ళి పోకుండా లేపనాలు పూసి) ఇరెకాకు తరలించారు. అక్కడ, తిరునాళ్ళలో దీన్ని ప్రదర్శించి, మనిషికి పది సెంట్ల వంతున ప్రవేశ రుసుము కూడా వసూలు చేశారు.

హుకర్‌జిం, మరో 153 మంది మాడాక్స్ (స్త్రీలు, పిల్లలతో సహా)ను ఇండియన్ టెరిటరీకి తరలించారు. ఆరేళ్ల తర్వాత హుకర్ జిం మరణించాడు. 1909 వరకు ఇంకా అనేక మంది వృద్ధాప్యంతో, రోగాలతో మరణించారు. మిగిలిన 51 మాడాక్స్ ఆరెగాన్ రిజర్వేషన్‌కు చేరారు.

బఫేలో బతకాలి

ఈ కొండకోనల్లో, రిజర్వేషన్లలో మేముండలేం. విశాలమైన పచ్చిక మైదానాలలో యథేచ్ఛగా తిరగటానికి అలవాటుపడ్డాం. స్థిరనివాసాలు ఏర్పరుచుకున్న జాతి త్వరగా చచ్చిపోతుంది. అక్కడి మనుషులు త్వరగా ముసలివాళ్లవుతారు. మావి సంచార తెగలు. నడవగలిగిన ఈ నేలంతా మాదే. బల్లెం, డాలు, విల్లంబులు పక్కన పెట్టి మీకు స్నేహ హస్తం అందించాం. చేసిన వాగ్దానాలకు కట్టుబడి వుండాల్సిన బాధ్యత మీకు లేదా? కమిషనర్లు వచ్చి మమ్మల్ని రక్షిస్తామంటారు. మీరేమో, కనిపిస్తే కాల్చేస్తామంటారు. తరతరాలుగా ఈ నేల మాది. కాని ఇప్పుడేమో, ఎక్కడ చూసినా మీ సైనికులే. వాళ్లకు మా కలప కావాలి. మా జంతువులను వేట కోసం సరదాగా చంపకండి. మా ఆహార నిల్వలవి. ఆకలేసినప్పుడు మాత్రమే వాటి ప్రాణం తీయాలి.

- సాటాంటా, కియోవా తెగ నాయకుడు.

ఎదురు పడినప్పుడు ఎవరు ముందర ఆయుధం ఎక్కు పెట్టారో మీరే చెప్పండి. పండుగల్లో యుద్ధ నాట్యం చేస్తాం. కాని యుద్ధం చెయ్యటానికి ఇష్టపడం. భార్యాపిల్లల ఆకలి తీర్చటానికి వేటకోసం వచ్చినప్పుడు మొదట కాల్పులు జరిపింది మీ సైనికులే. మా దేశంలోనే మాకు రక్షణ లేకపోతే మరెక్కడికెళ్ళి బతకాలి? మా గుడిసెలు, ఆవాసాలు తగలబెట్టి మీరు చలిమంటలు కాచుకుంటారా? జంతువులకు బదులు, మా వీర యోధులను చంపుతున్నారెందుకు? అడవిదున్నల్లా మేమూ ప్రాణాలకు తెగించి పోరాడక తప్పలేదు. కోమాంచీలంటే కుక్క పిల్లల్లా బలహీనులు కాదని నిరూపించామా లేదా!

మీరెందుకంత పౌరుషంగా మాట్లాడతారు? మిత్రుల మధ్య సంభాషణ మధురంగా సాగాలి. కాకరకాయలాగా చేదుగా కాదు. మా కోసం రిజర్వేషన్లు ఏర్పాటు చేస్తాం. ఇళ్లు ఆస్పత్రులు కట్టిస్తామన్నారు మీరు. మాకు అవేమీ వద్దు. స్వచ్ఛమైన గాలీ, ఎండా కావాలి మాకు. ఈ నేల మీద స్వేచ్ఛగా తిరగగలగాలి. నాలుగు గోడల మధ్య బతకటం మా కిష్టముండదు. రియోగ్రాండ్, అర్కాన్సాస్‌ల మధ్యనున్న ప్రతి నీటి చెలిమలో నీళ్లు తాగాను నేను. నేను వేటాడని పొదలేదు. నా తాతతండ్రుల్లాగే నేనూ ఇక్కడే బతకాలి. చావాలి.

కోమాంచీ నేలంతా మాదేనని వాగ్దానం చేశాడు వాషింగ్టన్‌లోని గ్రేట్ ఫాదర్. మీరేమో వెళ్లిపొమ్మంటున్నారు. మా ఆహారం దున్నలు. గొర్రెలు కాదు. టెక్సన్‌లు వచ్చి మా ప్రాంతమంతా ఆక్రమించుకున్నారు. వాళ్లను ఖాళీ చెయ్యమనండి.

-పర్రా - వా- సామెన్ (టెన్ బేర్స్), యాంపారికా కోమాంచీల నాయకుడు.

1868 డిసెంబర్‌లో, వాషిటా యుద్ధం తర్వాత, "షెయెనీలు, అరాపాహోలు, కియోవాలు, కోమాంచీలు ఫోర్ట్ కాబ్‌కు వచ్చి లొంగిపోవాలి. లేదా సైనికుల గుళ్లకు బలికావాలి" అంటూ ఆదేశించాడు జనరల్

షెరిడాన్.

బ్లాక్ కెటిల్ వారసుడిగా ప్రకటించుకున్న లిటిల్ రోబ్. ఎల్లో బేర్లు షెయోనీలనూ, అరాపాహోలనూ వెంటపెట్టుకుని వచ్చారు. కొమాంచీ నాయకుడు టోసావీ కూడా స్వచ్ఛందంగా వచ్చి లొంగి పోయాడు. కియోవాలు మాత్రం షెరిడాన్ ఆజ్ఞను ధిక్కరించారు. తక్షణం సరెండర్ కాకపోతే మొత్తం తెగనే నాశనం చేస్తానని హార్డ్ బ్యాక్‌సైడ్ కస్టర్ ద్వారా హెచ్చరించాడు జనరల్.

"ఫోర్ట్ కాబ్‌లో స్వేచ్ఛ వుండదు. తెల్లవాళ్ల దయాధర్మాల మీద ఆధారపడి బతకటమెందుకు?" అని ప్రశ్నించారు కియోవా యువకులు. 1867 నాటి మెడిసిన్ లాడ్జి ఒడంబడిక ప్రకారం ఈ ప్రాంతం మీద తమకు హక్కున్నది. జంతువులను స్వేచ్ఛగా వేటాడుకోవచ్చు. ఆర్కాన్సాస్, రెడ్ రివర్‌ల మధ్య పశువుల మందలు తిరిగినంత కాలం తమకు ఎవరి సహాయమూ అక్కర్లేదు. కియోవాలు మంచి అశ్వికులు. గుర్రాలను బాగా పరిగెత్తించగలరు. వేటలో తుపాకులు వాడరు. గురి తప్పకుండా బాణాలు వెయ్యగల నేర్పు వీళ్ల సొంతం. జంతువుల మాంసం ఆహారంగానూ, చర్మాలు దుస్తులుగానూ ఉపయోగపడతాయి.

అవమానాన్ని సహించలేని షెరిడాన్ కియోవా క్యాంపుల మీద దాడి చేశాడు. రెయినీ మౌంటెన్ క్రీక్‌లో చలికి గజగజ వణుకుతున్న ఇండియన్ల మీద తూటాల వర్షం కురిపించారు సైనికులు. పూర్తి స్థాయి యుద్ధాన్ని నివారించే ఉద్దేశంతో, తెగ నాయకులు సాటాంటా, లోన్ వూల్ఫ్ మరికొందరు యోధులను వెంట బెట్టుకుని కస్టర్‌తో మంతనాలకు బయల్దేరారు.

సాటాంటాది పెద్ద శరీరం. భుజాల కిందికి జారిన జులపాలతో కదిలే పర్వతంలా కనిపిస్తాడు. మొహానికి ఎరుపు రంగు పులుముకుని, ఎరుపు పక్షి ఈకలు కట్టిన బల్లెం చేతబట్టి, గుర్రం మీద ముందుకు కదిలాడు. సాటాంటా భోజన ప్రియుడు. తాగటానికి ఇష్టపడతాడు. శత్రువుల సమక్షంలో కూడా హాయిగా నవ్వగలడు. కస్టర్‌ను కలిసినప్పుడు సంతోషంగా వున్నాడేమో, కరచాలనం చెయ్యటానికి చేయి ముందుకు చాచాడు. కస్టర్‌కు ఇండియన్లంటేనే అసహ్యం. చేయి వెనక్కు తీసుకున్నాడు.

తెల్లవాళ్ల స్వభావాలను బాగా అర్థం చేసుకున్న సాటాంటా, అవమానాన్ని భరించి, తదుపరి కార్యక్రమం కొనసాగించాలనుకున్నాడు. వ్యక్తిగత ఇష్టాయిష్టాల వల్ల అమాయకులు మరణించగూడదు. బ్లాక్ కెటిల్ తొందరపాటు వల్ల ఎన్ని ప్రాణాలు గాలిలో కలిశాయో, తనకు తెలుసు. ఇద్దరు దుబాసీల సహాయంతో చర్చలు ప్రారంభమైనాయి. అయితే, వాళ్లకు 'కియోవా' మాటలు సరిగా అర్థం కావని త్వరలోనే తెలిసింది. వాకింగ్ బర్డ్ (కియోవా) తన వాదన బలంగా వినిపించాడు. కాని కస్టర్‌కు ఒక్క ముక్క కూడా అర్థం కానట్టుంది. వాకింగ్ బర్డ్‌కు విసుగొచ్చింది. సైనికుల ఇంగ్లీషును అనుకరిస్తూ,

"లొంగిపోతారా లేక చంపమంటారా?" అంటూ ప్రశ్నించారు దుబాసీలు. మరుక్షణమే, చర్చలకు తెరదించుతూ, సాటాంటా, లోన్‌వూల్ఫ్‌లను అరెస్టు చెయ్యమన్నాడు కస్టర్. కియోవాలందరూ వచ్చి సరెండరయిందాకా వీళ్లిద్దరూ ఫోర్ట్‌కాబ్‌లో బందీలుగా వుండాల్సిందే. "కాని, మావాళ్లను రమ్మని సందేశం పంపించటానికైనా ఓ మనిషి కావాలిగద" అన్నాడు సాటాంటా. వెంట వచ్చిన సాటాంటా కుమారుడు కియోలవద్దకు వెళ్ళవచ్చాన్నాడు కస్టర్. ఆ తర్వాత గాని, ఇండియన్ల యుద్ధతంత్రమేమిటో తెలిసిరాలేదు షెరిడాన్‌కు. సాటాంటా కుమారుడు గ్రామాల్లోకి కెళ్ళి "ఫోర్ట్ కాబ్‌కెళ్లొద్దు. అందరూ పశ్చిమంగా బఫెలో కంట్రీకి పారిపోండి" అని తన వాళ్ళను హెచ్చరించాడు.

బ్లాక్ కెటిల్

చేతులూపుతూ కస్టర్‌కు కోపం తెప్పించాడు.

"లొంగిపోతారా లేక చంప మంటారా?" అంటూ ప్రశ్నించారు దుబాసీలు. మరుక్షణమే, చర్చలకు తెరదించుతూ, సాటాంటా, లోన్‌వూల్ఫ్‌లను అరెస్టు చెయ్యమన్నాడు కస్టర్. కియోవాలందరూ వచ్చి సరెండరయిందాకా వీళ్లిద్దరూ ఫోర్ట్‌కాబ్‌లో బందీలుగా వుండాల్సిందే. "కాని, మావాళ్లను రమ్మని సందేశం పంపించటానికైనా ఓ మనిషి కావాలిగద" అన్నాడు సాటాంటా. వెంట వచ్చిన సాటాంటా కుమారుడు కియోలవద్దకు వెళ్ళవచ్చాన్నాడు కస్టర్. ఆ తర్వాత గాని, ఇండియన్ల యుద్ధతంత్రమేమిటో తెలిసిరాలేదు షెరిడాన్‌కు. సాటాంటా కుమారుడు గ్రామాల్లోకి కెళ్ళి "ఫోర్ట్ కాబ్‌కెళ్లొద్దు. అందరూ పశ్చిమంగా బఫెలో కంట్రీకి పారిపోండి" అని తన వాళ్ళను హెచ్చరించాడు.

తెల్లసైనికుల కళ్లుగప్పి, బందీలుగా వున్న కియోవాలు ఒక్కొక్కరే తప్పించుకున్నారు. సాటాంటా, లోన్‌వూల్ఫ్‌లకు మాత్రం అవకాశం చిక్కలేదు. చివరికి ఫోర్ట్ కాబ్ కారాగారంలో మిగిలింది వీళ్ళే. తన సిబ్బంది చేతకాని తనానికి కోపం తెచ్చుకున్న జనరల్ షెరిడాన్, కియోవాలందరూ తిరిగి లొంగిపోకపోతే, బందీలిద్దర్నీ వురితీస్తానన్నాడు.

బ్లాక్‌మెయిల్ పని చేసింది. నాయకుల మీది గౌరవంతో కియోవాలు స్వచ్ఛందంగా ఫోర్ట్‌కాబ్ చేరుకున్నారు. ఒక్క యోధుడు, 'వుమన్స్ హార్ట్' మాత్రం తన అనుచరులతో స్టేక్‌డ్ ప్లెయిన్స్‌కు వెళ్లి క్వాహాదే కొమాంచీలతో చేతులు కలిపాడు.

బందీలైన కియోవాలు, కొమాంచీల కోసం సైన్యం, ఒక దుర్భేద్యమైన కొత్త జైలు నిర్మించింది. దాని పేరే ఫోర్ట్ సిల్ రెడ్ రివర్ సరిహద్దులో వున్న ఈ కోట నుండి తప్పించుకోవటం అసాధ్యం. అక్కడి కమాండర్‌గా ఉన్న "జనరల్ బెంజిమిన్ గ్రీర్సన్ ఒక్కడే తెల్లవాడు. సైనికులందరూ నల్లవాళ్ళే. ఇండియన్లు వీళ్లకు "బఫెలో సోల్జర్స్" అని పేరు పెట్టారు.

జనరల్ షెరిడాన్ ఒకనాడు ఫోర్ట్‌కు వచ్చి సాంటాటా, లోన్‌వూల్ఫ్‌లను విడుదల చేసి, చివాట్లు పెట్టి ఇకనైనా విధేయత ప్రకటించ మన్నాడు.

"అర్థమైంది. ఇకనుండీ మీరే మా యజమానులు. మీ ఆజ్ఞలను శిరసావహించటం మా కర్తవ్యం. ఈ భూమి మీది. ఇక్కడి వనరులు మీవి. ఇకపై కియోవాలు మిమ్మల్ని ప్రతిఘటించరు. కియోవా నాయకుడిగా ఇదే నా వాగ్దానం" అంటూ తమాయించుకున్నాడు సాంటాంటా.

మొక్కజొన్న నాటే సమయానికి రెండు వేల మందికి కియోవాలనూ రెండువేల అయిదు వందల మంది కోమాంచీలనూ రిజర్వేషన్లకు తరలించారు. వేటాడటమే జీవన విధానంగా వున్న కొమాంచీలకు మళ్ళీ పొలంపనులెందుకు చెయ్యాలో అర్థం కాలేదు. కొంత కాలం క్రితం టెక్సాస్‌లో వ్యవసాయం ప్రారంభించినప్పుడు, ఈ తెల్లవాళ్లు, తమనక్కడనుండి తరిమేసి అడవుల్లో వేటాడుకొమ్మని బలవంత పెట్టారు. కాని "యజమానులను ప్రశ్నించకూడదు" అన్నాడు ఒక వృద్ధనాయకుడు బాల్డ్‌హెడ్ టాటమ్ (పంటల గురించి యూరోపియన్లకు తెలియజెప్పిందే ఇండియన్లు).

ఇక కియోవాల సంగతి - భూమి దున్నటం ఆడవాళ్లపని అనుకుంటారు వీళ్లు. ధాన్యం అవసరమైతే తమ జంతు చర్మాలు విచిటా (తెగ)ల కిమ్మి 'మార్పిడి' వ్యాపారం చేసుకోవచ్చు. వ్యవసాయం అవసరమని చెప్పటానికి సాకులు వెదికారు. "మొక్కజొన్న మరీ గట్టిగా ఉంటుంది. నా పళ్ళు నొప్పి పెడుతున్నాయి" అన్నాడు సాటాంటా. తుపాకులూ, బుల్లెట్లూ ఇప్పిస్తే దున్నలను వేటాడి హాయిగా రుచికరమైన బీఫ్ తినొచ్చు.

ఆ సీజన్‌లో కియోవాలూ, కొమాంచీలు కలసి నాలుగువేల బుషెల్స్ (అమెరికన్ల ధాన్యపు కొలమానం) మొక్క జొన్నలు పండించారు. అయిదువేల అయిదువందల మంది ఇండియన్లకు ఇంకా అనేక వేల గుర్రాలకు అదే ఆహారం. త్వరలోనే ధాన్యం నిలువలు నిండుకున్నాయి. 1870 వసంతకాలం నాటికి జనమంతా ఆకలితో హాహాకారాలు చేశారు. ఈ బాధ చూడలేక బాల్డ్‌హెడ్ టాటమ్ వేటకు అనుమతించాడు.

ఇంకా వుంది....

పెండ్యాల మురళి

'బడిపంతులు' లో ఎన్టీఆర్‌తో...!

ఆప్యాయంగా వుండేవాళ్ళం

అవార్డులు తెలీని ధైర్యాన్నిచ్చాయి. ఇక కళలకు భాషాభేదాలు లేవు. సావిత్రి నా సినిమాలు చూసి డాన్స్ చేసేదట. జగ్గయ్యగారు స్టేజీ ఆర్టిస్టు. అలాగే కృష్ణకుమారి, షావుకారు జానకి, శారద.. ఇలా చాలామందిమి ఆప్యాయంగా వుండేవాళ్ళం. అసూయ ద్వేషాలు లేవు. చక్కగా పలుకరించుకునేవాళ్లం. కష్టం వస్తే ఒకరినొకరు ఆదుకొన్న సందర్భాలు ఎన్నో. ప్రభాకర్ అనే వ్యక్తిని ఆదుకునేందుకు నిర్మాణ బాధ్యతలు స్వీకరించాం. కథ విని 'పూర్ణా పిక్చర్స్' అధినేత మంగరాజు 'మీరే నిర్మాతగా చేయవచ్చుగదా' అన్నారు. దాంతో నేను, నాగేశ్వరరావు కలిసి నటించడమే కాకుండా మొట్టమొదటిసారిగా 'అశ్వనీ పిక్చర్స్'తో కలిసి నిర్మాతలుగా మారాం. అదే తర్వాత 'అంజలీ పిక్చర్స్'గా మారింది.

సినిమాలంటేనే దురభిప్రాయమున్న రోజుల్లో చిత్రరంగంలోకి మీరెలా రాగలిగారు?

నా కుటుంబీకులందరు కళల్ని ప్రేమించేవాళ్ళు. అందుకే నాకు ఎటువంటి ఇబ్బంది కలగలేదు. మా నాన్నగారు తబలా వాయించేవారు. చదువు పెద్దగాలేదు. 6వ తరగతి వరకే చదివాను. అప్పట్లో సినిమాలు కూడా ఎక్కువగా చూసేదాన్ని. ఎక్కువసార్లు 'మంగమ్మ శపథం' చూశాను.

మీ చిత్రాల్లో ఇష్టమైనవి చెప్పగలరా?

అన్నీ ఇష్టమైనవే.. 'అనార్కలి' సంగీతపరంగా చాలా ఇష్టం. చారిత్రాత్మక కథ అది. ప్రేమ, త్యాగం అంశాల్తో రూపొందింది.

నిర్మాతగా నష్టపడిన సందర్భాలు....?

'అంజలీ పిక్చర్స్' బ్యానర్‌పై చాలా చిత్రాలు నిర్మించాం. వేదాంతం రాఘవయ్యగారు నాకు డాన్స్‌మాస్టర్. మా బ్యానర్‌లో చాలా చిత్రాలకు దర్శకత్వంకూడా వహించారు. 'సక్కుబాయి' సినిమాను మరాఠీలో ఎస్.వి.రంగారావు హీరోగా తీశాం. దాదాపు 28 సినిమాలు నిర్మించాం. ఇక లాభనష్టాలు అనేవి మామూలేకదా. కొన్ని సినిమాలు నష్టాలు కలిగించాయి. నా భర్త చాలా ఫీలయ్యేవారు. మనోనిబ్బరంతో ముందుకు సాగాం.

మిమ్మల్ని ప్రభావితం చేసిన సంఘటనలు వివరిస్తారా?

ఇలవేల్పు, చరణదాసి..చిత్రాలకు గాను రెండు భాషల్లోనూ అవార్డులు దక్కాయి. అవార్డులు తెలీని ధైర్యాన్నిచ్చాయి. ఇక కళకు భాషాభేదాలు లేవు. సావిత్రి నా సినిమాలు చూసి డాన్స్ చేసేదట. జగ్గయ్యగారు స్టేజీ ఆర్టిస్టు. అలాగే కృష్ణకుమారి, షావుకారు జానకి, శారద.. ఇలా చాలామందిమి ఆప్యాయంగా వుండేవాళ్ళం. అసూయ ద్వేషాలు లేవు. చక్కగా పలుకరించుకునేవాళ్లం. కష్టం వస్తే ఒకరినొకరు ఆదుకొన్న సందర్భాలు ఎన్నో. ప్రభాకర్ అనే వ్యక్తిని ఆదుకునేందుకు నిర్మాణ బాధ్యతలు స్వీకరించాం. కథ విని 'పూర్ణా పిక్చర్స్' అధినేత మంగరాజు 'మీరే నిర్మాతగా చేయవచ్చుగదా' అన్నారు. దాంతో నేను, నాగేశ్వరరావు కలిసి నటించడమే కాకుండా మొట్టమొదటిసారిగా 'అశ్వనీ పిక్చర్స్'తో కలిసి నిర్మాతలుగా మారాం. అదే తర్వాత 'అంజలీ పిక్చర్స్'గా మారింది.

మీరు హైదరాబాద్ మకాం మార్చుక పోవడానికి కారణం?

నేను ఎక్కువగా తమిళ చిత్రాల్లో నటించాను. అప్పట్లో సినిమాలు బిజీగా ఉండేవి. పిల్లలు పెద్దవాళ్ళు అయ్యారు. వాళ్ల చదువుల గురించి ఆలోచించే వాళ్ళం. అప్పటికే ఆస్తిపాస్తులు అమర్చుకొన్నాను. అందుకే 'తుకారాం' సినిమాను ఇక్కడికి వచ్చి చేశాను. నాగేశ్వరరావు హైదరాబాద్ వచ్చేసరికి వారి పిల్లలు చాలా చిన్నవాళ్ళు.

టీవీ సీరియల్‌కూడా తీశారు? మళ్ళీ తీసే ప్రయత్నం వుందా?

సినిమాల్లో నష్టపోయాక... ఓసారి షిర్డీ దర్శించాం. ఆయనపై సీరియల్ తీద్దామని అనుకున్నాం. ఆయన కృపతోనే 'షిర్డీ సాయి భక్త సాయి' అనే సీరియల్ తీశాం. మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆర్థికంగా కొంత స్థిమితపడ్డాం.

మీ పిల్లలెవరూ సినిమాల్లోకి రాకపోవడానికి కారణం?

మాకు ఇద్దరు అబ్బాయిలు. ఒకరు డాక్టర్. మరొకరు ఇంజనీర్. ఇద్దరూ విదేశాల్లోనే ఉన్నారు. వారికి ఈ రంగంపై ఆసక్తి లేదు. మా మనవరాలు అనుకు మాత్రం ఇంట్రెస్ట్ ఉంది. యు.ఎస్.ఎ.లో పుట్టి పెరిగింది. 'అభినందన' అనే కన్నడ చిత్రం కూడా చేసింది. తెలుగులో ఎస్.వి. రంగారావు మనవడితో కలిసి ఓ చిత్రం షూటింగ్‌లో పాల్గొంది. కానీ డ్రెస్ నచ్చలేదని ఏవేవో డ్రెస్‌లు ఇచ్చి వేసుకోమన్నారు. పద్ధతులు నచ్చక చేయనంది. ఈలోగా ఆ సినిమా దర్శకుడు నిర్మాతను మోసం చేసేసరికి సినిమా ఆగిపోయింది. దీంతో ఇక ఇక్కడ ఉండనని అమెరికా వెళ్ళిపోయింది.

దర్శకత్వం చేయాలనిపించలేదా?

నాకు ఎడిటింగ్ అంటే ఇష్టం. మా సినిమాలన్నింటి ఎడిటింగ్‌లో పాల్గొనే దాన్ని. దర్శకత్వం చేయాలనే ఆలోచన రాలేదు.

❋



కోకోనట్ దోశ

కావలసిన పదార్థాలు

బియ్యం - రెండు కప్పులు, అటుకులు- 1 కప్పు
పచ్చికొబ్బరి తురుము-1/2 కప్పు,
పెరుగు - రెండు కప్పులు, ఉప్పు- తగినంత,
వంటసోడా- 1/4 స్పూన్

తయారు చేసే విధానం

పెరుగులో బియ్యం, అటుకులు నాలుగు గంటల పాటు నానబెట్టుకోవాలి. తరువాత మెత్తగా రుబ్బుకోవాలి. పైన చెప్పుకొన్న అన్ని పదార్థాలను కలిపి మరునాడు దోసెలు వేసుకోవాలి. నచ్చిన చట్నీతో సర్వ్ చేయాలి. ఇష్టపడేవారు దోశ కాల్చేటప్పుడు పంచదార వేసి కాల్చాలి. కోకోనట్ దోసెలు రడీ.



చికెన్ కట్‌లెట్స్

కావలసిన పదార్థాలు

చికెన్-1 కప్పు(ఉడికించిన మెత్తని చికెన్), వరిపిండి లేదా కార్న్ ఫ్లోర్-3 టేబుల్ స్పూన్లు, ఉప్పు-1/4 టేబుల్ స్పూన్ (తగినంత), తెల్ల మిరియాలు-1/4 టీ స్పూను, జాజికాయ పొడి-1/4 టీ స్పూను, ఎగ్‌సొన-(2 ఎగ్గులు), పాలు-1/1/2, రొట్టె ముక్కలు-1కప్పు, నూనె-వేయించేందుకు తగినంత

తయారు చేసే విధానం

ఒక సాస్ పాన్‌లో వెన్నను కరిగించండి. తర్వాత అందులో కొంచెం కొంచెంగా నాలుగు టేబుల్ స్పూన్ల పిండిని చేర్చి ఉండలు కట్టకుండా కలపండి. తర్వాత దానిలో పాలు పోస్తూ కలపండి. మధ్యరకం మంట మీద చక్కగా ఉడికి. ద్రావణం కొంచెం చిక్కబడుతుండగా, ఉడికించిన చికెన్ కండ ముక్కలను అందులో వేయండి. తరిగిన కొత్తిమీర, ఉప్పు, మిరియాలపొడి, జాజికాయ పొడులను అందులో వేసి, బాగా కలిపి, ఒక పొంగు వచ్చేలా ఉడికించండి. దించి చల్లార్చండి. ఆ మిశ్రమం చల్లారిన తరువాత, కొంచెం కొంచెంగా భాగాలు చేసి, గుండ్రంగాకానీ, కోడి గుడ్డు ఆకారంలోగానీ కట్‌లెట్స్‌ను ఒత్తుకోండి. అలా ఒత్తుకున్న కట్‌లెట్స్‌ను ఒకసారి పిండిలో అటూ ఇటూ దొర్లించండి. కోడిగుడ్డులోని తెల్ల సొనను కొంచెంగా గిలకొట్టండి. అందులో పిండిలో దొర్లించిన కట్‌లెట్‌ను ముంచి, రొట్టె ముక్కల పొడిలో అటూ ఇటూ అంటుకునేలా అద్ది, ఓ పక్కన ఉంచి ఆరనివ్వండి. అరగంట తరువాత కళాయిలో నూనె వేడిచేసి, రెండు వైపులా దోరగా వేయించి తీసుకొని వడ్డించండి.

కంద వేపుడు

కావలసిన పదార్థాలు

కంద - అర కిలో, నూనె - 100 గ్రా॥, కారం- 1/1/2 టేబుల్ స్పూన్,
ఉప్పు - తగినంత, జీలకర్ర- 1 స్పూను, కరివేపాకు -2 రెబ్బలు

తయారు చేసే విధానం

కంద పొట్టు తీసి చిన్న చిన్న ముక్కలు కోసి కడగాలి. కాసిని నీళ్లు పోసి ఉడకబెట్టుకోవాలి. అవి మెత్తగా ఉడికిన తరువాత చిల్లుల గిన్నెలో వేసి పక్కన పెట్టుకోవాలి. కారం, జీలకర్ర, ఉప్పు, కరివేపాకు మెత్తగా నూరి పక్కన పెట్టుకోవాలి. కావలసిన వారు వెల్లుల్లి కూడా వేసి నూరుకోవచ్చు.

బాండీలో నూనెవేసి కాగిన తరువాత ఈ ఉడకబెట్టుకున్న ముక్కలు వేసి సన్న సెగమీద మెల్లగా తిప్పుతూ వేయించుకోవాలి. ఇవి ఎర్రగా వేగిన తరువాత నూరి పెట్టుకున్న కారం ముద్ద కూడా వేసి బాగా కలిసేటట్లు తిప్పుతూ వేయించుకోవాలి. ఇవి సాంబారుకు, పప్పుకూరకు నంజుకోవటానికి కూడా బాగుంటాయి.



జింజర్ లెమన్ జ్యూస్

కావలసిన పదార్థాలు

నిమ్మ రసం జూస్ - రెండు కప్పులు
చెరకు రసం ఐస్ క్యూబ్స్ - 1/2 కప్పు
ఉప్పు- 1/4 టీ స్పూన్
పుదీనా క్యూబ్స్ -4 వేసుకోవచ్చు (ఇష్టమైతే)

తయారు చేసే విధానం

చెరకు రసం, పూదీనా రసం, వేరు వేరుగా ఐస్ ట్రేలలో పోసి క్యూబ్స్ తయారు చేయాలి. నిమ్మరసం, మిగతా అన్ని రకాల క్యూబ్స్‌ను కలిపి చల్లగా సర్వ్ చేయాలి.



తేడాగా వున్నదేది?



బాలనేస్తం



నిముషంలో నింపగలరా!

ఇదిగో నేస్తాలూ! ఇక్కడ కొన్ని రంగుల స్పెల్లింగులు వున్నాయికదా. వాటిని చదరాల్లో చకచకా నింపాలి. అదీ నిముషంలో. మరి మొదలెట్టండీ. రెడీ 1..2..3..



ఇలా చేద్దాం

పేపర్ లాంతర్ కావాలా

బుడుగులూ! మీకు పేపర్‌తో లాంతర్ చేయడం వచ్చా? రాదా! ఏం కంగారుపడకండి. ఇవాళ మనం అదే చెప్పకోబోతున్నాం. సంతోషమేగా! మరి ఏమాత్రం ఆలస్యం చేయకుండా మొదలెట్టేద్దాం.

కావాల్సిన వస్తువులు: మందపాటి పేపర్ (చార్టు ముక్క), కత్తెర, గమ్, రంగులు, బ్రష్.

తయారు చేసే విధానం: 1. పేవర్ తీసుకొని దీర్ఘ చతురస్రాకారంలో కత్తిరించండి. దీన్ని మధ్యకు మడవండి.

2. బొమ్మలో చూపిన విధంగా పేపరును మళ్లీ మధ్యకు మడవండి.

3. రెండు పొరలు గట్టిగా పట్టుకొని మడిచిన దగ్గరకు కత్తెరతో సన్న సన్న చీలికలుగా కత్తిరించండి.

4. పేపరును తెరిచి చూడండి. పేపరు రెండు చివరలు దగ్గరకు చేర్చి గమ్‌తో అతికించండి.

5. అంతే! పేపర్ లాంతర్ రెడీ అయిపోయినట్టే. ఇలా మీరు రకరకాల సైజుల్లో తయారుచేయవచ్చు. పైభాగంలో దారం కట్టి గదిలో రూఫ్‌కి అక్కడక్కడా వేలాడదీస్తే... అందంగా వుంటుంది. మీ స్కూల్లో ఏవైనా ప్రత్యేక సందర్భాల్లో ఇలా అలంకరించవచ్చు. అంతేకాదు. దీన్నే గ్లాస్ హోల్డర్‌గా కూడా తయారుచేయవచ్చు. చివరి బొమ్మలో చూపిన విధంగా చేసి దానిమీద గ్లాసు పెట్టి టేబుల్ మీద అమర్చండి. ఎంత బావుంటుందో!



ఎన్ని పదాలు-రాయగలరు!

చిన్నారులూ– ఇక్కడ జోకర్ ఒక చార్టు పట్టుకున్నాడు చూశారుగా. అందులో డిక్షనరీ అనే ఆంగ్ల పదం వుంది. స్పెల్లింగులు ఉపయోగించి మీకు చేతనైనన్ని పదాలు రాయండి. 18 పదాలు రాయగలిగితే మీకు ఆంగ్లంలో మాంచి పాండిత్యం వున్నట్టు.

ఆన్సర్: donar, city, rain, today, ray, cry, coat, can, acid, not, road, nod, no, dirty, dint, data, dan, ton.



పది తేడాలు కనిపెట్టండోచ్



సమాధానం :

1. కింది బొమ్మలో బాణం గుర్తు పైకి చూపిస్తోంది. 2. బోర్డు కింద అబ్బాయి హెల్మెట్ పెట్టుకున్నాడు. 3. కింది బొమ్మలో రెండవ ఇల్లు తలుపు తెరచివుంది. 4. పై బొమ్మలో బ్యానర్ కొద్దిగా తేడాగా వుంది. 5. టాటా స్టీల్ బిల్డింగ్‌కి ఒక కిటికీ లేదు. 6. పై బొమ్మలో కుడిచేతివైపు చివర వున్న టోపీ మనిషికి కళ్లు లేవు. 7. లావుపాటి బట్టతల మనిషి కోటు తేడాగా వుంది. 8. 5వ నెంబర్ షాపు యజమాని జుట్టు తేడాగా వుంది. 9. 6వ నెంబర్ షాపులో కూర్చున్న వ్యక్తికి పాదాలు లేవు. 10. కింది బొమ్మలో హెల్మెట్లు అమ్ముతున్న వ్యక్తికి మీసాలు లేవు.

నీడ-ఏదబ్బా...

హాయ్! నా పేరు నానీ! నా నీడ ఇక్కడే వుంది. కాకపోతే నావి కాని నీడలు కూడా వున్నాయి. వాటిలో అసలు నా నీడ ఏదో చెప్పకోండి చూద్దాం.

ఆన్సర్: రెండు



చుక్కలు కలిపితే సరి



విలన్ వాలెంటైన్లు

హిప్నో కమలాకర్

ఫిబ్రవరి 14...
వాలెంటైన్ డే...
ప్రేమికుల దినోత్సవం...

క్యాలండర్‌లో ఈ తారీకు ఎప్పుడెప్పుడు వస్తుందా అని యువతీ యువకులు వెయ్యికళ్లతో ఎదురుచూస్తుంటారు. తమ మనసులో వున్న ప్రేమను ప్రేయుడికో/ ప్రేయురాలికో ఆ రోజు చెప్పాలని కలలు కంటుంటారు. అందుకోసం గులాబీల గుత్తిని ఎలాగూ తీసుకెళతారు. ఇంకా వెరైటీగా ఏం ఇస్తే బాగుంటుందోనని విపరీతంగా ఆలోచించి సెలక్ట్ చేస్తుంటారు.



ఇంత వరకు చదవడానికి, చెప్పుకోడానికి బానే అనిపిస్తున్నా... ఆ తర్వాతే అసలు సమస్య మొదలవుతుంది. ఒకవేళ సదరు ప్రేమికుడు తను ఇష్టపడిన అమ్మాయికి మనసులోని మేటర్ చెప్పాక ...ఆమె 'నో' అన్నదనుకోండి. అతను విపరీతంగా కుంగిపోవడం...బాధ పడిపోవడం... వేదనకు గురి అవడం...మనసు నిండా తన పట్ల ద్వేషం నింపుకోవడం...పగ..ప్రతీకారాలతో రగిలిపోవడం... అదను చూసుకొని ఆమె మీద దాడి చేయడం...గాయపరచడం, ప్రాణాలు తీయడం...లేదా తన ప్రాణాలు తీసుకోవడం... చదవడానికే బాధగా వున్నా... ప్రేమ పేరుతో ఈ మధ్య అనేక నేరాలు, ఘోరాలు జరుగుతున్నాయి.

అన్నిటికన్నా ఘోరమైన విషయమేమిటంటే సమాజంలో ప్రేమ పేరుతో ఒక విష సంస్కృతి మెల్లగా చాప కింద నీరులా చేరుతోంది. అప్పుడప్పుడే వికసిస్తున్న టీనేజి పిల్లల మనసుల్లో విష బీజాలు నాటుకుంటున్నాయి. నేరాలను అదుపు చేయడం పోలీసుల శాంతి భద్రతల సమస్యే ఐనప్పటికీ ఇది సామాజికవేత్తలు, మానసికవేత్తలు, తల్లిదండ్రులకు ఒక సవాల్‌గా పరిణమించిన సమస్య. ఈ సమస్యను తొలగించేందుకు మార్గాల అన్వేషణ పక్కన పెడితే, అసలు ఈ సమస్యను అర్థం చేసుకోవడమే ఒక సమస్యగా వుంటుంది. దీని తీరుతెన్నులను అర్థం చేసుకోవడానికి ముఖ్యంగా తల్లిదండ్రులకు, టీనేజి పిల్లలకు అవగాహన, పరిజ్ఞానం చాలా అవసరం.

దాడి ఎందుకు చేస్తారు?

ఈ సమస్యను మనం రెండు భిన్నమైన కోణాల్లో పరిశీలించాల్సి వుంది. టీనేజీ పిల్లలు ప్రేమలో పడడానికి గల మానసిక ప్రేరణలేమిటి..? రెండోది ప్రేమ విఫలమయినప్పుడు చెలరేగుతున్న నేర ప్రవృత్తికి దారి తీసే మానసిక స్థితిగతులేమిటి..? వాస్తవానికి వ్యక్తిలో నేర ప్రవృత్తికి చెందిన మూర్తిమత్వ లోపం వున్నప్పుడు... మెదడులో రసాయనిక పదార్థాల సమతౌల్యత దెబ్బతిన్నప్పుడు... ప్రేమించిన వ్యక్తి పట్ల హఠాత్తుగా దీనికి పూర్తిగా భిన్నమైన ద్వేష భావాలను పెంపొందించుకుంటాడు. ఇటీవల విజయనగరం జిల్లాలో జరిగిన సంఘటననే తీసుకుందాం. ఉపాధ్యాయుని వృత్తిలో వున్న వ్యక్తి, తన దగ్గర తొమ్మిదో తరగతి చదువుతున్న ఒక అమ్మాయిని ప్రేమించమని వేధించడం మొదలు పెట్టాడు. ఆమె డిగ్రీ స్థాయికి వచ్చిన తర్వాత ఒక రోజు ఆమెను బయటకు తీసుకువెళ్లి ప్రేమిస్తావా లేదా అని పట్టుకున్నాడు. ఆమె కాదనటంతో వెంటనే తన



ఇంటి వాతావరణమూ ప్రభావితం చేస్తుంది

ఇంట్లో తల్లి దండ్రులు చెరోవైపు ఉద్యోగాలకు పరుగు పెట్టడం. పిల్లల ఆలనా పాలనా చూచే తీరిక వారికి లేక పోవడం. ఒక వేళ వున్నా పిల్లలతో వారికి సరయిన సమన్వయం లేకపోవడం, వంటి కారణాల రీత్యా పిల్లలది ఒక దారి, పెద్దలది ఒకదారి అవుతున్నది. ఈనేపథ్యంలో పిల్లలు సరయిన మానసిక వికాసాన్ని పొందలేక పోవడం జరుగుతోంది. మరికొంతమంది ఇళ్లల్లో తల్లి దండ్రుల మధ్య గొడవలు, అభిప్రాయ బేధాలు కూడా వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. తల్లి దండ్రులేర్పరచుకునే వివాహేతర లైంగిక సంబంధాలు కూడా ఇందుకు కారణమవుతుంది. డబ్బు సంపాదన యావలో ఇంటిని పిల్లల్ని పట్టించుకోకుండా వుండడం సమస్యను మరింత జటిలం చేస్తుంది. పిల్లలకు ఈ వయసులో స్నేహితుల్లా మెలిగే తల్లిదండ్రులు అవసరం. అప్పడే పిల్లల ప్రవర్తన, వారిలో చోటు చేసుకుంటున్న మార్పులు, వారి అభిప్రాయాలలో ఏర్పడుతున్న కల్లోలాలు పట్టించుకునే అవకాశం పేరెంట్స్‌కు లభిస్తుంది.

జేబులోంచి యాసిడ్ బాటిల్ తీసి ముఖాన కొట్టాడు. అంటే ఒక వేళ ఆమె కాదంటే ఇలా చేయాలని ముందుగానే ప్లాన్ చేసుకున్నాడన్న మాట! ఆ వ్యక్తిలో నేర ప్రవృత్తికి చెందిన మైండ్ సెట్ అంతకు ముందే డెవలప్ అయి వుంది. ప్రేమ విఫలమయినప్పుడు హఠాత్తుగా ఆ షాక్‌ను తట్టుకోలేక తాత్కాలిక ఉద్రేకానికి లోనయి ఏదో చేయడం వేరు, ఇలా ప్రీ ప్లాన్డ్ గా చేయడం వేరు. నేర ప్రవృత్తి ఇలా ప్రేమ పేరుతో దండెత్తుందా అన్నది ప్రశ్న. ఒక వేళ ఇదే నిజమైతే ప్రేమ ముసుగులో తమ తమ నేర వాంఛను చల్లార్చుకోవడానికి కొంతమంది ప్రయత్నిస్తారని భావించాలి.

అసలు ప్రేమంటే ఏంటి..?

ఇది చాలా చిక్కు ప్రశ్న. మనం నిత్య జీవితంలో భర్తను, ప్రియుడిని, ప్రియురాలిని, ప్రేమించడంతోబాటూ, పిల్లల్ని, తల్లిదండ్రులను, తోబుట్టువులను, పెంపుడు జంతువుల్ని, దేశాన్ని ప్రేమిస్తాం. ఇంద్రధనుస్సుని, సముద్రతీరాన్ని, ప్రకృతిని, అన్నిటినీ మనిషి ప్రేమిస్తాడు. ఇలా విభిన్నరకాల సందర్భాలలో, వేర్వేరు అర్థాలను దృష్టిలో పెట్టుకుని వినియోగించటానికి ఇంగ్లీషు భాషలో ఒకే ఒక పదం వుంది. అదే ప్రేమ !

మనిషికి, మనిషికీ, మధ్య గల "ప్రేమ" గురించి, ఇచ్చిన నిర్వచనం కొంచెం సరళంగా అన్పిస్తుంది. అవతల వ్యక్తి యొక్క ఆనందం, నీ ఆనందమంత ప్రాముఖ్యత కలిగినదిగా నీవు భావించే స్థితిని ప్రేమ అనొచ్చు. రోమియో జూలియట్‌లో షేక్స్పియర్ వర్ణించిన ప్రేమ ఇదే! ఏరకమైన ప్రేమ అయినప్పటికీ, ప్రేమించిన వ్యక్తి గురించి ఆలోచించడం ముఖ్యం. అది కొరవడిందంటే ఆ ప్రేమ య్వనంలో వున్న వాంఛ అవుతుంది. ఒక యువకుడు తనతోటి అమ్మాయిని శారీరకంగా పొందడం కోసం మాత్రమే "ఐ లవ్ యు" అనొచ్చు. లేదా ఆమె కోసం ప్రాణాలైనా అర్పించే గుణం తనకుందని ప్రకటించుకోవడం కోసం కూడా అలా అనవచ్చు. అతని మాటల ద్వారా అది ఆ అమ్మాయి పట్ల అతనికి గల నిస్వార్థపూరితమైన ప్రేమను బయటపెట్టకపోవచ్చు. కాగా కొంతమంది డబ్బు, ఆకర్షణ, హోదా, అధికారం మొదలైన వాటి వలన కూడా ప్రేమను నటిస్తారు. కొందరు తమ బాగోగుల గురించి స్వార్థ చింతన లేకుండా ప్రేమించుకుంటారు. ఇందులో కోరికకు ప్రాధాన్యత వుండదు.

టీనేజి ప్రేమలో ఇది సాధ్యమా...?

టీనేజి బాలబాలికలల్లో శారీరక మార్పులు వస్తాయి. సరిగ్గా అదే సమయంలో పిల్లలు స్వంత వ్యక్తిత్వాలను రూపొందించుకోవడం మొదలౌతుంది. ఈ రెండు పరిణామాలు ఏక కాలంలో ఏర్పడడం వల్ల, టీనేజి పిల్లల్లో ఆపోజిట్ సెక్సు పట్ల మొగ్గు చూపడం, తల్లి దండ్రుల నుండి వేర్పాటు ధోరణి ఏర్పడడం... దాంతో అంతవరకూ వారితో ఎటాచ్ అయి వున్న వ్యక్తులు కాస్తా ఇప్పుడు స్వతంత్రులుగా మారడం.... ఈ క్రమంలో వారికి ఒంటరి తనం ఏర్పడడం, తమ భావాలను సమానస్థాయిలో ఆదరించి ఆశ్రయమిచ్చే ఆలంబన కావాలనుకోవడం... కలిసి కన్పించిన వ్యక్తి పట్ల ఆకర్షణను, ప్రేమను పెంపొందించుకోవడం జరుగుతుంది. వాస్తవానికి ఇది శారీరకమైన చర్య. దీని ఫలితంగా ప్రభావితమైన ఆలోచనలు, వారి వారి మూర్తి మత్వాల రూపకల్పనలు తోడయి వారిని ప్రేమ వైపుకు మొగ్గు చూపేలా చేస్తాయి. ఈ దశలో శారీరక ఆకర్షణే ప్రధానంగా ప్రభావం చూపెడుతుంది. పిల్లలు దీనికి ప్రేమ అని పేరు పెట్టుకున్నప్పటికి, ప్రేమ తాలూకు అసలైన స్వభావాన్ని తెలుసుకోవడానికి వారి వయసు సరిపోదు. ఈ వయసులో ఏర్పడ్డ ప్రేమ సంబంధాలు నిక్కచ్చిగా వుండి గొప్ప ప్రేమికులుగా ఒక జంట ఎదిగే అవకాశాలను మనం తోసి పుచ్చలేం కాని.....చాలా మంది మాత్రం ఆకర్షణ దగ్గరే ఆగిపోతారు. అంచేత దీనిని మనం కచ్చితంగా ప్రేమే అని చెప్పలేం. టీనేజిలో వయసు కారణంగా ఏర్పడే ఒక

సంఘర్షణా పూరితమైన మానసిక పరిస్థితి. ఇక్కడే పిల్లలకు గైడెన్స్ కావాలి.

రెచ్చగొట్టే అంశాలు

శారీరకంగా ఏర్పడే పరిస్థితికి, మానసిక స్థితి కూడా తోడై టీనేజి పిల్లల్ని వారికే తెలియని అయోమయ స్థితికి లోనయ్యేలా చేస్తుంటే మరికొన్ని అంశాలు ఇక్కడ ఉత్ప్రేరకాలుగా పనిచేస్తుంటాయి.

ఫ్యాషన్లు

నాగరికత పేరుతో ఇప్పటి తరం పిల్లలు తమకు నచ్చిన దుస్తులను వేసుకుంటున్నారు. అదేమి తప్పుకాదుకాని, ఈ విషయంగా కొంత విపరీత పోకడను అనుసరించడం సరికాదు. అలాగే టీనేజి పిల్లల జీవన విధానాన్ని పార్కులు, సినిమాలు, పబ్‌లు, డిస్కోలు వంటివి వారిని మరింత ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయి.

సాంప్రదాయాల పట్ల సరయిన అవగాహన ఏర్పడక పోవడం, తాము పెరుగుతున్న వాతావరణ పరిస్థితులు వాటి హద్దులను గురించి వారికి పట్టింపు ఏర్పడక పోవడం, ముందు తరాల వారి పైన చులకన భావన ఏర్పడడం, క్రమశిక్షణ లేక పోవడం, జీవితం పట్ల సరయిన దృక్పథం లేక పోవడం మొదలైన అంశాలు వారిని తప్పుదారి పట్టిస్తున్నాయి.

చదువు

ప్రస్తుతం మన విద్యావ్యవస్థలో అనివార్యమైన అవాంఛనీయ పరిస్థితి నెలకొని వుంది. టీనేజి పిల్లలు చదువు కోవాలి. అందుకు తగిన కాలేజీల్లో చేరాలి. కార్పొరేట్ కాలేజీల స్థాయినుండి మామూలు కాలేజీల దాకా పిల్లల్ని బంధించి చదువు చెప్పే పరిస్థితి వుంది. అలా చేయక పోతే విద్యార్థులు తగిన ర్యాంకుల్ని పొందలేరని ఒక వాదన. ఉదయం ఏడున్నరకు ఇంటినుండి బయల్దేరే విద్యార్థి రాత్రి ఎనిమిది లేదా తొమ్మిది ఐతే కాని ఇంటికి చేరదు. దాంతో విపరీతమైన వత్తిడి ఏర్పడుతోంది. ఈ వత్తిడిని తట్టుకోవడానికి వారు ఫలాయన వాదాన్ని ఆశ్రయించాల్సి వస్తోంది. సందు దొరికితే చాలు, ఉల్లాసంగా గడపడానికి ఉవ్విళ్ళూరే పరిస్థితి.....ఆపోజిట్ సెక్సుతో విచ్చలవిడి తనాన్ని ప్రోత్సహిస్తోంది.

హాస్టళ్ళు, వర్కింగ్ ఉమన్ హాస్టళ్ళు

ఇంటికి దూరంగా గడిపే పిల్లలు వుండేదిక్కడే. ప్రేమ పక్షులకు చక్కని నిలయాలు. ప్రేమించుకోవచ్చు, ప్రేమించమని వేధించవచ్చు, అవకాశం దొరికితే కిరాతకంగా రేప్ చేసి చంపేయవచ్చు. ఇటీవల విజయవాడ సమీపంలో జరిగిన ఆయేషా హత్య ఇందుకు ప్రత్యక్ష తార్కాణం.

ఇంటర్‌నెట్ కేఫ్‌లు

గుంటూరు జిల్లాలో ఒక సంవత్సరం క్రితం నెట్ కేఫ్‌ను నిర్వహిస్తున్న ఒక ప్రబుద్ధుడు, క్యాబిన్‌లో సీక్రెట్ డిజిటల్ కెమెరాని అమర్చి, నెట్‌కు వచ్చి ప్రేమించుకుంటున్న (?) టీనేజి పిల్లల రాసలీలలను చిత్రీకరించి వెబ్ సైట్‌లో పెట్టాడు. బరితెగించిన పిల్లలు ఇలాంటి చర్యలకు పాల్పడితే, ఆ అవకాశాన్ని వినియోగపర్చుకోవడంలో నిర్వాహకుని నేరం ఏమిటని ప్రశ్నిస్తే ఏం చెయ్యలేం కాని...ఇటువంటి నెట్‌లు విద్యార్థులు వెదికే స్థలాలకు నెలవులుగా మారడం పరిస్థితి తీవ్రతను తెలియ చేస్తున్నాయి. వెబ్ సైట్‌లో తన నీలి చిత్రాన్ని తానే తిలకించిన ఒక విద్యార్థిని దానిని తట్టుకోలేక ఆత్మ హత్య చేసుకుంది. ఆ తర్వాత నెట్ కేఫ్ ల నిర్వాహకులకు కొన్ని నిబంధనలను పెట్టడం జరిగింది. కాని ఇటువంటి సంఘటనలకు పూర్తిగా తెరపడలేదు. నీలి చిత్రాలను చూపించే వెబ్ సైట్‌లను తెరమీదకు రాకుండా నియంత్రించే ప్రక్రియ వున్నప్పటికి, దానిని కఠినంగా అమలు చేయడం జరగటం లేదు.

ఐ టీ రంగం విప్లవం

నెట్ సౌకర్యాలతో బాటు ఆవాంఛనీయమైన ఎన్నో పోకడలకు తెర తీస్తోంది. ఇంటర్‌నెట్ చాటింగ్ ద్వారా ప్రేమకథలు తయారవుతున్నాయి. కనీసం ముఖమైనా చూడకుండా ప్రేమించేయడం, ఆ తర్వాత ఇబ్బందులకు లోనవ్వడం. కాల్ సెంటర్లలో ఉద్యోగాలు, సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు ఎంతో మంది స్త్రీలను ఉపాధిరంగం వైపు ప్రోత్సహిస్తున్నా మరోవైపు వారి భద్రతకు ముప్పును కల్గిస్తున్నాయి. డీసెంట్ ప్రొఫెషన్ ముసుగులో ఇన్‌డీసెంట్ ప్రపోజల్స్ వస్తున్నాయి.

సినిమాలు, టీవీలు

ఇవి కూడా తమ పాత్రలను సమర్థవంతంగా పోషిస్తూ, ప్రేమకు జేజేలు పలుకుతున్నాయి. పదోతరగతిలోనే ప్రేమ కోసం ఎంతటి రిస్క్ కయినా వెనుకాడని హీరో హీరోయిన్లు, తల్లి దండ్రులను ఎదిరించే క్రమంలో విప్లవాత్మక ధోరణిని చూపించి, వారిని ఎందుకూ పనికి రాని జోకర్లగా చిత్రించడం, ఉదాత్తమమైన లెక్చరర్ పాత్రల చేత చీప్ కామెడీలు చేయించడం నీలి చిత్రాల మాదిరిగా డ్యూయెట్‌లు, నైతిక విలువలు లోపించిన సీరియళ్లు... ఇవన్నీ పిల్లల మనోవికాసాన్ని తప్పుదారి పట్టిస్తున్నాయి. టీనేజి పిల్లల చుట్టూ ఇటువంటి రెచ్చగొట్టే వాతావరణం నెలకొని వున్నప్పుడు వారిలో ఆరోగ్యకరమైన మానసిక వికాసం ఏర్పడేందుకు ఎంతవరకు అవకాశం వుంటుందనేది ప్రశ్నార్థకం.

ప్రేమికులెందుకు ఆత్మహత్యలకు పాల్పడతారు?

ఆత్మహత్యలను తొలుత పరిశోధించింది మనో విశ్లేషకులే. ఫ్రాయడ్ మాటల్లో చెప్పాలంటే ఆత్మహత్య డిప్రెషన్‌కు కొనసాగింపు చర్య. కావాల్సిన వ్యక్తిని ప్రేమించనని ఖండితంగా



ప్రేమను కాదంటే హత్యలెందుకు చేస్తారు?

ప్రేమ విఫలమైనప్పుడు ఆత్మ ద్వేష భావాలు కల్గిన వాళ్లు తమను తాము అంతం చేసుకుంటారని మనం చెప్పకున్నాం. దీనికి విరుద్ధమైన వైఖరి వున్న వాళ్ళు ఇందుకు వ్యతిరేకంగా ఎదుటివారిని చంపేస్తారని పరిగణించడం సరికాదు. ప్రేమ విఫలమైనప్పుడు కిరాతకపు ప్రవృత్తి మేల్కోనడానికి అనేక కారణాలు వుండవచ్చు. ఈ కారణాలు సిట్యుయేషనల్ టెంపర్ మెంట్ వంటి న్యూరోటిక్ స్థాయినుండి, మేనియా వంటి గరిష్ట స్థాయి కారకాలు కూడా వుంటాయి. అసలు తాను ఎంతగానో ప్రేమించిన ప్రియురాలిని చంపేయాలనే తలంపు రావడమే ఒక పిచ్చితనం. అంటే ఇటువంటి చర్యలకు పాల్పడే వాళ్లు కచ్చితంగా పిచ్చితనం వున్న వాళ్లే అయి వుంటారు. ఇది ఉన్మాద చర్య ఆలోచనల్లో సమన్వయం. వ్యవస్థీకృత విధానం లేక పోడం వంటివి కారణాలవుతాయి. వీరు మానసిక దౌర్బల్యం కలవారు. వారి ప్రవర్తనకు మూర్తిమత్వ లోపాలు, మెదడులో రసాయనిక సమతౌల్యత దెబ్బ తినడం, లోపభూయిష్టమైన పెంపకం, నేర చరిత్ర (శ్రీలక్ష్మి కేసులో మనోహర్ లా) బై పోలార్ డిజార్డర్ (హైదరాబాదులో ప్రేమికుల జంటమీద దాడికి దిగి వారిని గాయపర్చిన వ్యక్తి లా) స్కిజోఫ్రేనియా, పారనాయడ్ స్కిజో ఫ్రేనియా వంటి సైకోటిక్ రోగాల కారణంగా ఇటువంటి ఘాతుకాలకు పాల్పడడం జరుగుతుంది.

చెప్పేసినప్పుడు ఒక్కసారిగా తనపైన తనకే ద్వేషం కల్గుతుంది. మనిషి దేనినయినా తట్టుకోగల డుకాని, తనకు సమ్మతం దొరకక పోవడాన్ని భరించలేడు. ఆ కాస్సేపు అతని మనసు నిండా స్వీయ ద్వేష భావాలు ఏర్పడతాయి. తన ఉనికికే అర్థం లేదన్పిస్తుంది. దాంతో మరణాన్ని స్వాగతిస్తాడు. ఎవరికయినా ప్రేమ విఫలం కాగానే ఇంచుమించుగా ఇవే రకాలయిన ఆలోచనలు కల్గుతాయి. వాటిని తట్టుకునే మానసిక స్థైర్యం విషయంలోనే హెచ్చు తగ్గులుంటాయి. తీవ్రంగా చలించి పోయిన వ్యక్తి ఆత్మహత్యలకు పాల్పడతాడు. కాగా ఇలా ఆత్మహత్యలకు ప్రేరేపించే మానసిక ఉద్వేగ తీవ్రత ఒక్కసారిగా పుట్టుకు రాదు. అందుకు సంబంధించిన మానసిక స్వభావం ఆ వ్యక్తుల్లో ఆదినుండి కన్పిస్తూనే వుంటుంది. కాకపోతే వాటిని ఆ వ్యక్తి కాని, అతని తరపు వ్యక్తులు గాని గమనించక పోయుండవచ్చు. స్కిజాయడ్ పర్సనాలిటి వున్న వాళ్లు, డిప్రెషన్‌లకు తరచు లోనయ్యే మనస్తత్వం కలవారు ఇటువంటి చర్యలకు పాల్పడతారు. అంతవరకు తమకు అంటే వారి అంతరంగానికి ఒక స్వాంతనను కల్గించే ఆలంబన భావన ఒక్క సారిగా తొలగి పోవడంతో వారిలో అంతులేని దుఃఖం ఏర్పడుతుంది. కాగా స్కిజాయడ్ మనస్తత్వం కలిగిన వాళ్లు ఒక్కసారిగా ముప్పిరిగొన్న మనోభావాల కారణంగా హఠాత్తుగా నిర్ణయం తీసుకుని ఆత్మహత్యలకు పాల్పడతారు. కాబట్టి వీరి విషయంలో ముందు జాగ్రత్త తీసుకునే అవకాశాలు బాగా తక్కువ. ఐతే డిప్రెషన్ పర్సనాలిటి కల్గిన వ్యక్తుల విషయంలో మనకు ముందుగా జాగ్రత్త పడితే వారిని రక్షించే అవకాశం వుంటుంది.



నేరం అవకాశానిది

ప్రతి మనిషిలోను జంతు ప్రవృత్తి, నేర ప్రవృత్తి అంతర్లీనంగా వుంటుంది. ఐతే సూపర్ ఇగో రక్షణ కారణంగా ఈ ప్రవృత్తి నియంత్రణలో వుంటుంది. అలాగే మనిషి హోదాకు, మంచిపేరుకు కట్టుబడి వుంటాడు. నేరం చేస్తే పడే శిక్ష భయం కారణంగా కూడా నేర ప్రవృత్తి అదుపులో వుంటుంది. ఆధ్యాత్మిక చింతన, సమతౌల్యం కల్గిన ఆలోచనలు మనిషిని మానవత్వం వైపుకు మళ్లిస్తాయి. వీటికి భిన్నంగా, అవకాశం, అర్థిక, అంగ బలాలు, తాను నేరం చేశాడనే సంగతి ఎట్టి పరిస్థితులలోనూ ఎవ్వరికి తెలియదని కచ్చితంగా అన్పించినప్పుడు మనిషిలో మృగం మేలుకునే పరిస్థితి వుంటుంది. ముఖ్యంగా నేరం జరిగే చోట బాధితుడు లేదా బాధితురాలు తాను తప్ప ఇంకెవ్వరూ లేరనే ధీమా కల్గడం కూడా నేర ప్రవృత్తిని ప్రోత్సహిస్తుంది. అంచేత ప్రేమికులు చాలా జాగ్రత్తగా వుండాలి. ఎంత తెలిసిన వ్యక్తి అయినా కూడా వెళ్ళేటప్పుడె ఒంటరిగా పోరాదు. ఎవరో ఒకర్ని తోడు తీసుకు వెళ్ళడం మంచిది. లేదా తాము ఎక్కడికి వెళ్తున్నది కావాల్సిన వ్యక్తులకు సమాచారం అందించి వెళ్లడం మంచిది.





కథ

కె.ఆనంద్

తర్వాత వాడి అసలు స్వరూపం బయట పడింది. రోజూ తాగి ఇంటికి వచ్చేవాడు. దాంతో పాటు చెడు తిరుగుళ్లు కూడా. దీంతో ఇంట్లో జరిగే పరిస్థితి కూడా కష్టమయింది. పుట్టింటికెళ్లి డబ్బు తెమ్మని రోజూ రేవతిని వేధించేవాడు. డబ్బు తేలేక పోతే ఆ రోజు ఆమెకు నరకమే. పైగా చెడిపోయినదానివంటూ తిట్టేవాడు. ఇలా సంవత్సరం జరిగింది. తర్వాత డబ్బు కోసం రేవతిని పడుపు వృత్తి చేయమంటూ వేధించేవాడు. తన స్నేహితులను తీసుకొచ్చి వారితో గడపమనేవాడు. వినకపోతే గొడ్డును బాదినట్లు బాధేవాడు. ఎవరికీ చెప్పకోలేక రేవతి తనలో తానే కుంగిపోయేది. కొద్దిరోజులు ఎలాగో నెట్టుకొచ్చింది. తర్వాత బాధలు, వేధిపులు ఎక్కువవడంతో చేసేదిలేక ఆమె పుట్టింటికి వచ్చేసింది.

రేవతి

సార్! ఒక్క రూపాయి ఉంటే ఇవ్వరా? ప్లీజ్. అన్నం తిని మూడు రోజులయ్యింది. చాలా ఆకలేస్తోంది' అన్న దీనమైన మాటలు వినిపిస్తున్నాయి.

'ఏయ్! వెళ్లు!! రూపాయి లేదు ఏమీ లేదు ఫో! ఏం మనిషివి చూస్తే బాగా ఉన్నావ్. ఏం ఏదైనా పని చేసుకుని బతకొచ్చుగా? ఇలా అడుక్కోకపోతే... అడుక్కోవడం మరీ ఫ్యాషన్ అయిపోయింది ప్రతి ఒక్కరికీ' అన్న కఠినమైన మాటలూ విన్పిస్తున్నాయి.

"సార్.. ప్లీజ్ ఒక్క రూపాయి ఇవ్వండి సార్!" ఆ ఆడమనిషి దీనంగా అడుగుతోంది. కాని ఎదుటి వ్యక్తి స్పందించలేదు పైగా నోటికొచ్చినట్లు తిడుతున్నాడు. దూరంగా ఉన్న రమేష్‌కు ఈ మాటలు వినిపించడంతో 'ఎవరబ్బా' అని అక్కడకు వెళ్లాడు. ఇంకేముంది. దీనంగా అడుక్కుంటున్న ఆ అమ్మాయిని చూసి తన్ను తాను మరిచిపోయాడు. ఆవేదన చెందాడు. కారణం ఆమె ఎవరో కాదు. రమేష్ క్లాస్‌మేట్. కాలేజీ రోజుల్లో తనతో పాటే చదివిన అమ్మాయి. ఆ పరిస్థితుల్లో ఆమెను చూసి చాలా బాధపడ్డాడు. ఉండలేకపోయాడు. వెంటనే అక్కడికి వెళ్లి

"రేవతీ! ఏంటిలా? ఇక్కడ?!" అంటూ ఆత్మీయంగా అడిగాడు.

అభిమానంతో కూడిన రమేష్ పలుకరింపుతో ఆమె బిగ్గరగా ఏడ్చింది. అంతే రమేష్ తన వద్దనున్న క్యారేజ్‌ని ఆమెకిచ్చి తినమన్నాడు. తీసుకోవడానికి రేవతి సందేహించింది. తన వద్దనున్న కవర్‌లో వెయ్యమని చెప్పింది. ఇలా ఎందుకు అంటోందో అర్థం కాక రమేష్ ఒకింత ఆలోచించాడు. ఏదో బలమైన కారణం ఉంటుందనుకున్నాడు. ఏవైనా ఉంటే మళ్లీ తెలుసుకోవచ్చులే అనుకొని గట్టిగా వారించి క్యారేజ్‌లోనే అన్నం తినమన్నాడు. పాపం కడుపునిండా తిని ఎన్నిరోజులైందో.. ఆత్రంగా తిన్నది. క్యారేజ్‌తో కడుపు నిండలేదని అర్థమయ్యింది. అక్కడ సమోసాలు అమ్ముతున్న అబ్బాయిని పిలిచి పది రూపాయల సమోసాలు ఇప్పించి తినమన్నాడు. అవి కూడా ఆత్రంగా తిన్నది.

"ఆకలి ఇంత భయంకరంగా ఉంటుందా?" అనుకుంటూ రమేష్ ఏదో ఆలోచనలో పడిపోయాడు.

ఇంతలో తాను దిగాల్సిన స్టేషన్ రావడంతో "రేవతీ! మా ఇంటికి పోదాం రా.." అంటూ పిలిచాడు. తన పిలుపుకు ఆశ్చర్యపోయింది. రాను రానంటూనే తనతోపాటే ఇంటికి వెళ్లింది. భార్యను పిలిచి రేవతిని పరిచయం చేశాడు.

తర్వాత లోపలికెళ్లి ప్యాంటు మార్చుకుని లుంగీ వేసుకుంటూ భార్యతో ఇలా అన్నాడు...'కాలేజీ రోజుల్లో మా క్లాస్‌లో రేవతి చాలా అందంగా ఉండేది. చదువులోనూ ముందుండేది. అందరితోనూ కలుపుగోలుగా ఉండేది. అందరినీ బాగా పలకరించేది. వాళ్ల నాన్న ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండేవాడు. వాళ్ల కుటుంబం ఆర్థికంగా మంచి స్థితిలోనే ఉండేది. సమాజంలో మంచి ఫ్యామిలీగా వారికి పేరుండేది. తర్వాత నా డిగ్రీ అయిపోగానే నేను ఉద్యోగ వేటలో మునిగిపోయాను. తర్వాత ఏం జరిగిందో....ఇప్పుడిలా కన్పించింది" అంటూ కర్చీలో కూచుని ఆలోచిస్తూ...

జీవితమంటే ఇదేనేమో... 'బళ్లు ఓడలవుతాయి ఓడలు బళ్లవుతాయి' అనే సామెత గుర్తుకు వచ్చి ఒకింత అనీజీగా ఫీలయ్యాడు రమేష్. అంత అందంగా ఉండే రేవతి ఇప్పుడు చింపిరి జుట్టుతో.... చిరిగిన గుడ్డలతో...ఇలా పిచ్చిదానిలా... తన క్యారేజ్‌లో అన్నం తినేందుకు కూడా.... ఏదో బలమైన కారణం ఉంటుందనుకున్నాడు.

ఆడవాళ్లు ఆడవాళ్లతో మనసు విప్పి మాట్లాడతారని నిదానంగా వివరాలు తెలుసుకొమ్మని తన భార్యకు చెప్పాడు. ఏదీ బలవంతంగా అడగొద్దన్నాడు.

'సాయిబాబా గుడి ఊరికి దూరంగా ఉంటుంది. అక్కడ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. అంతేగాక మేము చదివే రోజుల్లో పరీక్షలప్పుడు అక్కడికి వెళ్లి చదువుకునే వాళ్లం. అక్కడికి వెళ్తే మనసు ప్రశాంతంగా ఉంటుంది' అనే ఉద్దేశంతో అక్కడికి రేవతిని తీసుకెళ్లమని రమేష్ తన భార్యకు చెప్పాడు.

గుడి నుంచి వచ్చిన తర్వాత రమేష్ భార్య చాలా బాధపడింది. 'మగ వాళ్లు ఇంత క్రూరంగా కూడా ఉంటారా?' అంటూ ఆవేశంతోను ఆవేదనతోనూ మాట్లాడింది.

'కారణం చెప్పకుండా ఇలా మాట్లాడతావేంటి?' అని రమేష్ అనడంతో చెప్పుకొచ్చింది...

"డిగ్రీ చదివే రోజుల్లో రేవతి వాళ్ల క్లాస్‌లో మనోహర్ ఉండేవాడు. చదువులో అంత తెలివైన వాడు కాకపోయినా పర్వాలేదు. వాడు రోజూ రేవతి వెంటపడేవాడు. తనను ప్రేమించమంటూ వేధించేవాడు. రోజూ ఇలా జరుగుతుండగానే.... ఒక రోజు రేవతి వాడిని నిలదీసింది. పెద్దోళ్లకు చెబుతానని బెదిరించేసరికి అప్పటికి మానుకున్నాడు. కాని తర్వాత మామూలే.. ఇలా డిగ్రీ అయిపోయింది. తర్వాత కొద్ది రోజులకు మనోహర్ ఒంటరిగా వెళ్తున్న రేవతిని బలాత్కారం చేశాడు. ఇంత జరిగాక ఇంక ఆ అమ్మాయిని ఎవరు పెళ్లి చేసుకుంటారు? రేవతి మంచి పిల్ల కాదని, చెడు తిరుగుళ్లు తిరుగుతోందనే ప్రచారం ముమ్మరంగానే జరిగింది. పర్యవసానంగా రేవతి ఆత్మహత్యా ప్రయత్నం చేసింది. దీంతో రేవతి వాళ్ల నాన్న మనోహర్ వాళ్ల నాన్నతో మాట్లాడి ఎలాగోలా పెళ్లికి ఒప్పించారు. పెళ్లి ఘనంగానే చేశారు. పెళ్లయ్యాక అనంతపూర్‌లో కాపురం పెట్టారు. కొద్దిరోజులు బాగానే సాగింది వారి సంసారం. తర్వాత వాడి అసలు స్వరూపం బయట పడింది. రోజూ తాగి ఇంటికి వచ్చేవాడు. దాంతో పాటు చెడు తిరుగుళ్లు కూడా. దీంతో ఇంట్లో జరిగే పరిస్థితి కూడా కష్టమయింది. పుట్టింటికెళ్లి డబ్బు తెమ్మని రోజూ రేవతిని వేధించేవాడు. డబ్బు తేలేక పోతే ఆ రోజు ఆమెకు నరకమే. పైగా చెడిపోయినదానివంటూ తిట్టేవాడు. ఇలా సంవత్సరం జరిగింది. తర్వాత డబ్బు కోసం రేవతిని పడుపు వృత్తి చేయమంటూ వేధించేవాడు. తన స్నేహితులను తీసుకొచ్చి వారితో గడపమనేవాడు. వినకపోతే గొడ్డును బాదినట్లు బాదేవాడు. ఎవరికీ చెప్పుకోలేక రేవతి తనలో తానే కుంగిపోయేది. కొద్దిరోజులు ఎలాగో నెట్టుకొచ్చింది. తర్వాత బాధలు, వేధిపులు ఎక్కువవడంతో చేసేదిలేక ఆమె పుట్టింటికి వచ్చేసింది. తర్వాత కొద్ది రోజులకు తాను మారాను ఇంటికి రమ్మంటూ ప్రాధేయ పడ్డంతో పెద్ద వాళ్లు రేవతిని ఒప్పించి భర్తతో ఇంటికి పంపించారు. కొద్ది రోజులు బాగానే చూసుకున్నాడు. తర్వాత మామూలే. ఒక రోజు కూల్‌డ్రింక్‌లో మత్తు మందు కలిపి రేవతి చేత తాగించాడు. ఆమె నిద్రలోకి జారుకోగానే ఆమె గదిలోకి తన స్నేహితులను పంపాడు. ఇలా ఎన్నిసార్లు జరిగిందో తెలీదు. తర్వాత జరిగింది చెప్పి 'ఎలాగూ చెడిపోయావు కాబట్టి రోజూ ఎవరితోనో ఒకరితో గడిపి డబ్బు సంపాదించమంటూ' వేధించేవాడు. ఆమెకు ఆరోగ్యం దెబ్బతింది. రోజూ జ్వరం వచ్చేది. ఆకలిగా ఉండేది కాదు. రోజురోజుకూ మనిషి సన్నగిల్లి పోయింది. ఆస్పత్రికి వెళ్లి పరీక్షలు చేయిస్తే అసలు విషయం బయట పడింది. దానికి కారణమైన తన భర్త కూడా ఆమెను ఇంట్లోకి రానీయలేదు. దానికి శిక్షను అనుభవించమంటూ ఇంట్లోంచి బయటకు నెట్టేశాడు. బంధువులకు తన చెడు తిరుగుళ్ల వల్లనే ఇలా రోగం తెచ్చుకుందని నమ్మించాడు. ఎక్కడెక్కడో తిరుగుతోందనీ దీంతో రోగం వచ్చిందనీ ప్రచారం చేశాడు. దీంతో ఎవరూ ఆమెను ఇళ్లల్లోకి కూడా రానివ్వలేదు. కనీసం తాగేందుకు నీళ్లు కూడా ఇచ్చేవారు కాదు. తల్లిదండ్రులకు తన మొహాన్ని చూపించలేక ఆదరించేవారు లేక ఇలా పిచ్చిదానిలా రైళ్లలో అడుక్కుంటూ కాలం వెళ్లదీస్తోంది.

అందంగా ఉన్న తనను ప్రేమించమంటూ వెంటపడి వేధించి పెళ్లి చేసుకున్న భర్తే ఇలా డబ్బు కోసం భార్యను

పతితగా మార్చి భరించలేని రోగానికి కారణం కావడం, దానికి ఆమెను బలి పశువును చేయడం ఎంత వరకు సబబు. ఇదేనా చదువు నేర్పిన విజ్ఞానం?" అంటూ రమేష్ భార్య ఆవేశంగా మాట్లాడింది.

రేవతి అలా అయ్యేందుకు కారణం తెలుసుకున్న వెంటనే తనకు తెలిసిన డాక్టరు వద్దకు తీసుకెళ్లి పరీక్షలు చేయించాడు రమేష్. కౌన్సిలింగు సెంటరుకెళ్లి అక్కడున్న వారితో పరిచయం చేయించాడు. తర్వాత తనలో వచ్చిన మార్పును చూసి చాలా సంతోషించాడు. తనకు జరిగిన అన్యాయాన్ని మరిచిపోయి ఆత్మవిశ్వాసంతో ముందుకు నడుస్తోంది. తర్వాత ఓపెన్ యూనివర్శిటీలో చేరి విద్యను కొనసాగించింది. ఎమ్మే చదివింది. తర్వాత ఎల్ఎల్‌బి చేసింది. ఎయిడ్స్ కౌన్సిలర్‌గా పని చేస్తూనే సమాజంలో తనలాగా మోసపోయిన, దెబ్బతిన్న వారికోసం పోరాడుతోంది. తాను ఈ విధంగా అయ్యేందుకు కారణమైన తన భర్తను వదిలిపెట్టరాదని కోర్టులో కేసు వేసింది. తన కేసును తానే వాదించుకునేందుకు సిద్ధమైంది. సమాజంలో మరో మహిళ తనలాగా కాకూడదనే ఉద్దేశంతో పోరాడుతోంది. ❋



డా॥ జె.పి.వైద్య

హ్యాపీ వాలెంటైన్ డే
బాబోయ్!!!

అమితాబ్
దేవానంద్
గురుదత్
మీనాకుమారి

ముల్లును భయపడుతూ భయపడుతూ ముట్టుకుంటే, అది ఏ మాత్రం కనికరం లేకుండా గుచ్చుకుంటుంది. అయితే, ధైర్యంతో పట్టేసుకోగలిగితే, దాని వాడీ, నొప్పి వేడీ అన్నీ తల వంచుకుంటాయి.

మనం భయపడి పారిపోతుంటే, మనల్ని తరిమి తరిమి మరీ బాధిస్తాయి సమస్యలు.

కాని, దీక్షతో మనం ఎదుర్కొగల్గితే, ఆ సమస్యలు కూడా మరీ చప్పన... చటుక్కున కాకుండా ఆఖర్న తలవాల్చేయక తప్పదు.

'ప్రేమ'...

రెండు అక్షరాల అందమైన అనుభూతి అది!

"నాల్గు కొంపలు దూరు శ్వానంబు పోల్కి
మన హృదయములు దూరి ప్రేమంబు మెలగు
మనము విడకుండ హత్తించు పనికి మంచి
బంక జిగురంచు ప్రేమను పలుక వచ్చు"
అని ఒకరంటే-

"పవలు రేయు గ్రంథాంతర ప్రాంతరముల
నర్మ మృగముల వేటాడునట్టి బోయ
యంతరంగమున రసార్ద్రమైన వలపు
తొలకరించునే-"
అని మరొకరు ఉద్ఘాటించారు.

మనలాంటి మామూలు మనుష్యుల 'జిందగీ'లో - 'ప్రేమ సర్వ రోగ సంహారకం- ఏక మూలిక' అనో 'వురేయ్! అద్దంల నీ థోప్డా చూస్కున్నావురా? ఎట్ల మెర్సిపోతాంది. అమాస చంద్రుణి లెక్క?... దిమాగ్ కెక్కిందావురా వారీ!!! ప్రేమా గీమా అన్కుంట లేని పంచాయతీలు కొంపలకు తేకు. గమ్మున చద్వుకో! గప్‌చిప్ పాస్ కా! లేకుంటే తన్ని, కాల్లిరగ్గొట్టి కొంపల 'లాకప్'ల పడేస్తా! యాదుంచుకో!!' లాంటి డేంజరస్ డైలాగ్‌లు కొట్టి 'గజగజ' వణికించే పెద్దోళ్లుంటే?

-"బరాబర్ చెప్పినవ్ అన్నా! గందుకే మాపటికి పాన్ ఠేలా కాడ సేన్మ పోస్టర్లు చూస్కుంట కలలు కంటున్నం గదా!!"

ప్రేమ మహా కాంప్లికేటెడ్ లెక్కలాంటిది. సంతోషం గుణకారం, దుఃఖం భాగాహారం, స్నేహం కూడిక, శతృత్వం తీసివేత!

గమ్మత్తేమిటంటే 'ప్రేమ'లో పడ్డవాళ్ళు దోసిళ్ళకొద్ది శత్రువులను తయారు చేసుకున్నట్టే!

ఆ తిప్పలు మహా మహా 'సినిమా హీరో వీరు'లకే తప్పలేదు.

ఈ తరం వాళ్ళకు తెలియదు. కాని, ఆ తరం, ఆపైన తరం వాళ్లకు మరాఠీ హీరోయిన్ 'స్నేహలతా ప్రధాన్' గురించి అవగాహన ఉండి ఉండొచ్చు. ఆమె 'స్నేహాంకితా' అని ఆత్మచరిత్ర లాంటిది రాసుకున్నది. అందులో ప్రతి పేజీలో 'డాక్! డాక్'... అంటూ ఒక డాక్టర్ గారి ప్రసక్తి వస్తూ ఉంటుంది.

పాఠకుడు యమ టెన్షన్‌తో పేజీలు గబగబా తిగిరేస్తారు ఆతృత కొద్దీ... కుతూహలం కొద్దీ...

సదరు హీరోయిన్ గారు ఎంతో నేర్పుగా తెలివిగా ప్రతి పేజీని కదిలించే చందాన 'ప్రేమాయణం' కొనసాగిస్తారు కాని, బయట పడరు. 'అభిమానం, ఆత్మీయత, అదోరకమైన ఆకర్షణ, అనురాగం'...ఇలాంటి రసాలూరు మాటలు టన్నుల కొద్దీ, సంచులకొద్దీ దొర్లిపడ్తాయి.

హిందీ, తెలుగు, తమిళం, మళయాళం అనీ భేదభావాల్లేకుండా 'వెండితెర' మీద వెలుగు జిలుగుల రమ్యమైన రోమాన్స్ గీతాలు పాడిన జంటలు - 'తెర' చాటున

గీతాలు పాడకున్నా 'ప్రేమ ముచ్చట్లు' కొనసాగించిన వార్తల మీదే కొన్ని పత్రికలు బతికాయి.

'హాలీవుడ్'లో నైతే 'గ్లాసీ పేపర్ల బౌండ్ పుస్తకాల్లో నిండుకున్న 'ముచ్చట్లు' నేటికీ హాట్‌హాట్ టాపిక్స్ అభిమానులకు.

–"హా! ఏం చేయాలీ? ముంబాయి లాంటి చోట కూడా ప్రైవేసీ - ఏకాంతం దొరికి చావటం లేదూ" అని షూటింగ్స్ నెపంతో షైర్లు సాగించారు పెద్దోళ్ళు. వాళ్ళు గాల్లో విహరిస్తుంటే మనం నేల మీద గంతులేస్తూ పులకించి పోయాం. రాజకపూర్ నీలికళ్ళల్లో తన్ను తాను మరచిపోయిన నర్గిస్...

బుగ్గ వెంట్రుకల చికనా హీరో దేవానంద్ కోసం పరితపించిన సురైయా, ట్రాజెడీ కింగ్‌లా తెరమీద వ్యాపించిన 'దిలీప్' కోసం గొడవ పడ్డ మధుబాలా...'వహీదా రెహమాన్'తో దోస్తీ చేసిన 'గురుదత్'- అది భరించలేకపోయిన సెన్సిటివ్ గాయని 'గీతా'.....

రాళ్ళల్లో, రప్పల్లో వంకరటింకర కర్రముక్కల్లో అందాలు వెతికి, ఇంటి నిండా జమ చేసి - గుండెల్లో "ఎందరో" చేసిన గాయాలను మరచి పోలేకపోయిన 'మీనాకుమారి'... అలనాటి మేటి నటుడు 'మోతీలాల్'తో ఈనాటి మేటి నటి 'కాజోల్' అమ్మమ్మ దోస్తీ....

'పెళ్ళి' అనే బంధం కోసం బేజారై పోయిన అందాల దక్షిణాది నటి... 'బిగ్ బీ' హుందాతనం కోసం 'బేహోష్' అయిపోయిన అందాల తార...

'గుల్జార్' లాంటి సెన్సిటివ్ కవి,. దర్శకుడి జీవితంలో తేనె సోయగాలు నింపిన తేనె కళ్ళ అలనాటి హీరోయిన్....

తొలి సినిమాతో యావత్ భారత దేశాన్ని పిచ్చెక్కించిన 'బాబీ' నాయిక 'డింపుల్' కూడా 'కాకా' రాజేష్ ఖన్నాతో ఎన్నో తిప్పలు పడి 'చాబీ ఖోజాయ్' అనేసింది. ఇలా సినీరంగానికి చెందిన పలువురి జీవితాల్లో చాలా మంది 'అవునూ' - 'వద్దూ' అంటూ చాబీలు పోగొట్టుకున్న వాళ్ళే!

'యాహూఁ' అని హిందీ సినీ పరిశ్రమలో ఒక కొత్త ఒరవడికి తెర తీసిన 'షమ్మీకపూర్' ది ప్రేమ వివాహం. భార్య 'గీతా' మరణం అతడిని ఎంతో కృంగదీసింది. ఆయన సినిమాలు... అందులోని గీతాలు రమణీయమైన ఇంద్రధనస్సు లాంటివి. రాజేంద్ర కుమార్ అలనాడు 'తెరి ప్యారీ ప్యారీ సూరత్ కో కిసీకి నజర్ నా లగే చష్మె బద్దూ...ర్' అని రెపరెపల కళ్ళ 'సరోజా దేవి' తో దోస్తీ చేసినా 'తుమ్ కమ్‌సిన్ హోఁఁ .. నాదాఁ హోఁఁ నాజుక్ హో...' అని 'సాయిరా బానూ' వ్యక్తిత్వాన్ని వర్ణించినా

'తూ గంగాకీ మౌజ్ మై జమునాకి ధారాఁ' అని 'బైజూ' మీనాకుమారితో శ్వేత - శ్యామ చిత్రంలో ముచ్చటించుకున్నా

'హమ్‌కో తుమ్హారే ఇష్క్‌నే క్యాక్యా బనాదియా' అని 'జాయ్ ముఖర్జీ' ఏక్ ముసాఫిర్ లా 'ఏక్ హసీనా' సాధనాతో 'ఇష్క్' సాగించినా-

'ప్యార్ కియాతో డర్నా క్యా?' అని సలీమ్ దిలీప్ సాబ్‌నుద్దేశించి 'షహెం షాయే అక్బర్' దర్బార్‌లో 'మధుబాలా' ఎంత రమ్యంగా నాట్యం చేసినా-

'తెరే మేరే సప్నే అబ్ ఏక్ రంగ్ హై' అని బుగ్గ వెంట్రుకల చికనా హీరో. 'దేవ్ సాబ్' 'వహీదా రహమాన్'ని 'గైడ్' చేసినా-

'మై క్యా కరూఁ రామ్ ముఝే బుడ్డా మిల్‌గయా' అని వైజయంతి మాల రాజ్‌కపూర్‌ను ఉడికించినా-

'కజరారే.. కజరారే....' అని అమితాబ్ బచ్చన్ నిజ జీవితంలో ఆయన ఎత్తును అందుకోలేనంత 'బిగ్' గా ఎదిగిపోయినా...

'ఆంఖో మే తేరీ అజబ్ సి అజబ్ సి అదాయేఁ హై' అని షారూఖ్‌ల వారు దీపికా 'అందాలను' మెచుకున్నా-

మనం నేల టిక్కట్ల వాళ్ళం అయినా ఎగిరెగిరి గంతులేశాం!

'హీరో' చోట మనల్ని ఊహించుకొని పులకించి పోయాం....!

తరాలు మారాయి.... కాలం మారింది. వేషాలు మారాయి... తత్వాలూ మారాయి. అర్థం పర్థం లేని రణగొణ ధ్వనుల 'రీమేక్'లు మన ప్రాణం పీక్కుతింటున్నా

'ఆహాఁఁ!' - 'ఓహో! అని పులకించిపోయే వాళ్ళూ ఉన్నారు.

'ప్రేమ' మరణించదు. ప్రేమకు చావులేదు. ఈ ప్రపంచంలో ప్రేమకు ఒక ప్రత్యేకత, అర్హత ఉండాలంటే ప్రేమించే వాళ్ళు కాదు...ప్రేమించబడేవాళ్ళూ కావాలి. ఆనందంగా ఉండడానికి కావాల్సింది 'ప్రేమించిన మనిషి' అనే భ్రాంతి కాదు. ప్రేమించే, తపించే గుండె, ఆత్మీయంగా హత్తుకునే మనసూ కావాలి. ప్రేమకు గౌరవం. హుందా, బాధ్యతలూ తోడు కావాలి...!

పిచ్చెక్కినట్టు 'యు ఆర్ మై వాలెంటీన్...!' అని అప్పు చేసిన డబ్బుతో గ్రీటింగ్ కార్డ్స్, అరుపు గుండెలతో గులాబీలు అందించే ఈ 'నయా జమానా'లో 'పాత జమానా'ను జ్ఞాపకం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

'నిలువవే వాలు కనుల దానా' పాడిన ఎవర్ గ్రీన్ అందాల హీరో ఒకప్పుడు జగమే మాయా...' అని కూడా పాడారు. గుండెల్లో స్వచ్ఛమైన ప్రేమ పొంగిన రోజు బ్రతుకులోని మాయా మర్మం అర్థం అవుతాయి. అప్పటిదాకా 'నయా జమానా' వాళ్ళకు దూరం నుంచే దండాలు పెట్టుకుంటే నయం...! 'హ్యాపీ వాలెంటైన్ దే' అని గొంతు చించుకొని అరిచినంత మాత్రాన జీవితం హ్యాపీ అయితే? హూ విల్ నాట్ లైకిట్? ❄

రేఖ


డింపుల్ కపాడియా


వహీదా రెహమాన్


రాజేష్‌ఖన్నా

దీనిపై మీ స్పందనను రచయితకు తెలియచేయవచ్చు.

ఫోన్ : 08732223622

విజ్ఞాన వీచిక

ఎస్. వెంకట్రావు

సృజన లోపించిన సైన్సు పరిశోధనలు





భారత దేశంలో కొత్త కొత్త విషయాలు కనుగొనడం, నూతన ఆవిష్కరణలు చేయడం చాలా తక్కువగా ఉందని గత అక్టోబర్‌లో ఢిల్లీలో జరిగిన ఒక సదస్సులో సమర్పించిన పత్రం తెలిపింది. నేషనల్ ఫిజికల్ లేబరేటరీకి చెందిన శ్రీకృష్ణ జోషి ఈ పత్రం ప్రవేశ పెట్టారు. మన పరిశోధనా శాలలూ, విద్యాసంస్థలూ ప్రయోగాలకూ, భావాల మార్పిడికీ అనువైన వాతావరణాన్ని కల్పించకపోవడమే దీనికి కారణమని ఆయన చెప్పారు. భారత దేశ విద్యా వ్యవస్థే సృజనాత్మక పరిశోధనను చంపేస్తున్నదని చెప్పారు. విద్యకూ, పరిశ్రమల్లో ఉత్పత్తికీ సంబంధం లేకపోవడం, విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలంటే కేవలం పత్రాలు ప్రవేశపెట్టడానికే పరిమితం కావడం కూడా కొత్తకొత్త ఆవిష్కరణలు లేకపోవడానికి మరో కారణం. పిహెచ్‌డి పత్రాలకూ పరిశ్రమలకూ సంబంధమే ఉండడం లేదు. చివరికి ఐఐటి వంటి సంస్థలు కూడా పరిశోధనా పత్రాలకే ప్రాధాన్యతను ఇస్తున్నాయిగాని తమ సంస్థలోని పరిశోధకులు చేసిన కొత్త ఆవిష్కరణలు ఏమిటి అన్నదానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదు.

మన దేశంలో 1995 నుండి 2005 వరకు మొత్తం 50 పేటెంట్ దరఖాస్తులు నమోదుకాగా వాటిలో కేవలం ఆరు మాత్రమే భారతీయులవి. 44 పేటెంటు దరఖాస్తులను విదేశీ కంపెనీలు నమోదు చేశాయి.....

భారత దేశంలోని ఉత్పత్తి కేంద్రాల్లో కేవలం 16 శాతం మాత్రమే అంతర్గత శిక్షణా కేంద్రాలు కలిగి ఉన్నాయి. అదే చైనాలో అయితే 92 శాతం కంపెనీలు, దక్షిణ కొరియాలో 42 శాతం కంపెనీలు కార్మికులకు శిక్షణనిస్తున్నాయి.....

పై రెండు అంశాలు చాలు భారత దేశంలో నిపుణుల పరిస్థితీ, ఉత్పత్తి నైపుణ్యం పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోడానికి.

ప్రపంచ దేశాలన్నిటితో పోలిస్తే మన దేశంలో శాస్త్రవేత్తలకు అత్యధికంగా వేతనాలు అందుతున్నాయి కాని దేశంలో సైన్సు మాత్రం బాగా వెనుకపట్టు పట్టింది.

ప్రపంచంలోని ఐటి మేధావుల్లో మన దేశంలోనే అత్యధికంగా ఉన్నారు కాని సాంకేతిక నైపుణ్యంలోనూ, కొత్త కొత్త అంశాలపై పరిశోధనలు చేయడంలోనూ దేశం బాగా వెనుకబడిపోయింది.

ఇటీవల వెలువడిన రెండు అంతర్జాతీయ నివేదికలు వెల్లడించిన పై వాస్తవాలు మన దేశంలో మేధస్సు పరిస్థితి ఏమిటో తెలియజేస్తోంది.

2006లో యూరోపియన్ కమిషన్ 38 దేశాల జాతీయ గణాంక సర్వే నివేదికలను పరిశీలించి వచ్చిన నిర్ధారణలను గత ఏడాది చివరిలో విడుదల చేసింది. దాని ప్రకారం మన దేశంలో జీవన వ్యయాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఐరోపా శాస్త్రవేత్తల కన్నా భారతీయ శాస్త్రవేత్తలకు ఎక్కువ వేతనాలు అందుతున్నాయి. ఈ విషయంలో చైనా బాగా వెనుకబడి ఉంది. భాతర దేశంతోనూ, ఐరోపా ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే చైనాలో శాస్త్రవేత్తలకు వచ్చే వేతనాలు చాలా తక్కువని ఐరోపా యూనియన్ నివేదిక తెలిపింది.

అదే సమయంలో భారత దేశంలో కొత్త కొత్త విషయాలు కనుగొనడం, నూతన ఆవిష్కరణలు చేయడం చాలా తక్కువగా ఉందని గత అక్టోబర్‌లో ఢిల్లీలో జరిగిన ఒక సదస్సులో సమర్పించిన పత్రం తెలిపింది. నేషనల్ ఫిజికల్ లేబరేటరీకి చెందిన శ్రీకృష్ణ జోషి ఈ పత్రం ప్రవేశ పెట్టారు. మన పరిశోధనా శాలలూ, విద్యాసంస్థలూ ప్రయోగాలకూ, భావాల మార్పిడికీ అనువైన వాతావరణాన్ని కల్పించకపోవడమే దీనికి కారణమని ఆయన చెప్పారు. భారత దేశ విద్యా వ్యవస్థే సృజనాత్మక పరిశోధనను చంపేస్తున్నదని చెప్పారు. విద్యకూ, పరిశ్రమల్లో ఉత్పత్తికీ సంబంధం లేకపోవడం, విశ్వ విద్యాలయాల్లో పరిశోధనలంటే కేవలం పత్రాలు ప్రవేశపెట్టడానికే పరిమితం కావడం కూడా కొత్తకొత్త ఆవిష్కరణలు లేకపోవడానికి మరో కారణం. పిహెచ్‌డి పత్రాలకూ పరిశ్రమ లకూ సంబంధమే ఉండడం లేదు. చివరికి ఐఐటి వంటి సంస్థలు కూడా పరిశోధనా పత్రాలకే ప్రాధాన్యతను ఇస్తున్నాయిగాని తమ సంస్థలోని పరిశోధకులు చేసిన కొత్త ఆవిష్కరణలు ఏమిటి అన్నదానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదు.

టెక్నాలజీ రంగంలోనే కాదు మౌలిక సైన్సులో కూడా పరిశోధనల్లో మనం బాగా వెనుకబడ్డాము. ఈ విషయంలో నిన్నమొన్నటివరకు మనకన్నా వెనుకబడి ఉన్న చైనా నేడు మనల్ని అధిగమించి అమెరికా, యూరప్‌లతో పోటీ పడుతోంది. అయితే దేశంలో పరిశోధనలకూ, సృజనాత్మక ఆవిష్కరణ లకూ అవకాశం లేదా అంటే కావలసినంత ఉందని పరిశీలకులు చెబుతున్నారు. చేయాల్సినదంతా విద్యాసంస్థల్లోనూ, పరిశోధనా శాలల్లోనూ కొత్త ఆలోచనలకూ, పరిశోధనలకూ పదునుపెట్టే సంస్కృతిని అభివృద్ధి చేయడమే.

❋

నిజం

జడ్జి: ఇక్కడ నిజమే చెప్పాలన్న విషయం నీకు గుర్తుండే ఉంటుంది.

సాక్షి! ఎస్ యువరానర్.

జడ్జి: అబద్ధం చెబితే ఏం జరుగుతుందో తెలుసుకదా!

సాక్షి! తెలుసు మిలార్డ్.... నన్ను పిలుచుకు వచ్చిన వాళ్లు గెలుస్తారు. (నాలుక కరుచుకుంటూ...)

వర్షం పడ్డపుడే....

కస్టమర్: నాకిచ్చిన రూమ్ రూఫ్‌లోంచి నీళ్ళు చుక్కలు చుక్కలుగా పడుతున్నాయి. ఎప్పుడూ ఇలాగే ఉంటుందా?

రిసెప్షనిస్ట్: ఎప్పుడూ కారదు సార్, వర్షం పడ్డపుడే....

రాత

రాధా: మీ వాడు మెడిసిన్ ఎలా చదువుతున్నాడు గీతా?

గీత: ఏమోనే... వాడి ఉత్తరాలు అర్థమై చస్తేగా!

చివర

టీచర్: (ప్రార్థన సమయంలో) పనిష్మెంట్‌గా లైన్ చివర నిలబడమన్నాను కదా... మళ్ళీ ముందుకు ఎందుకు వచ్చావు?

రామ్: లైన్ చివర ఖాళీ లేదు మేడమ్... వెంకట్ నిలబడి ఉన్నాడు.

ఈత

తల్లి: ఒరే కన్నా! నేను ఈత ఎలా నేర్చుకున్నానో తెలుసా! ఓసారి మీ నాన్నతో కలిసి నదిలో పడవ షికారుకెళుతున్నాం. అప్పుడు ఈత నేర్పడం కోసం మీ నాన్న నన్ను నదిలోకి నెట్టేశాడు.

కొడుకు: అది ఈత నేర్పడం కోసం కాదనుకుంటానమ్మా!

నిద్రలో నడక

అప్పాజి: డాక్టర్ గారు! మీరెలాగైనా నిద్రలో నడిచే అలవాటును మాన్పించాలి.

డాక్టర్: (ఓ ప్యాకెట్ ఇస్తూ...) అయితే వీటిని వాడండి.

అప్పాజి: (ప్యాకెట్ ఓపెన్ చేయకుండానే) ఇవి నిద్ర మాత్రలా?

డాక్టర్ : కాదు. చిన్న మేకులు. వీటిని మంచం చుట్టూ చల్లుకుని నిద్రపోండి.

పిల్లి

వీరాజి: డాక్టర్ గారు.. నేను పిల్లి ననే భావన బలంగా ఉంది

డాక్టర్: ఎప్పట్నించి?

వీరాజి: నేను పిల్లి పిల్లగా ఉన్నప్పట్నించి!

- ఎస్. శ్రీనివాస్,
యర్రగొండ పాలెం, ప్రకాశం.

తియ్యని కల

"ఒరేయ్ రామూ తియ్యని కలలు రావాలంటే ఏం చెయ్యాలిరా?" ప్రశ్నించాడు శీను.

"పంచదార చప్పరిస్తుంటే సరి" జవాబిచ్చాడు రాము.

పండిత పుత్రుడు

స్కూల్ టీచర్ ఒక తండ్రిని కోప్పడుతున్నాడు

టీచర్: మీ వాడొక్కి వెధవ. ఎంత చెప్పినా చదవటం లేదు.

తండ్రి: (సంతోషంగా) అలాగైతే నా కల నెరవేరిందన్నమాటే.

టీచర్: అవును మరి, పండిత పుత్రుడు పరమ శుంఠ అంటారు కదా.

మన్నిక

"ఎక్కువ ధర పెట్టి కొన్న వస్తువులు కలకాలం నిలవాలని జాగ్రత్తగా చూసుకొనేదెవరు?"

"ఇంకెవరు అమ్మలు"

"మరీ ...! వస్తువులు ఏంటి?"

"నాన్నలు"

- తుమ్మెర రాధిక, తొర్రూరు, వరంగల్.







గృహ హింస చట్టం అవగాహనకు...

కొత్త పుస్తకాలు

మహిళలు అనాదిగా ఎన్నో రకాలుగా కుటుంబ హింసకు గురవుతున్నారు. కాలాలు మారినా కుటుంబహింస రూపం మారుతోందేకానీ దాని నుంచి వారికి రక్షణ, విముక్తి మాత్రం లభించడంలేదు. కుటుంబహింస నుంచి బయటపడాలంటే... దానికి సంబంధించిన చట్టం గురించి పూర్తిగా తెలుసుకోవాలి.

'స్త్రీలు-కుటుంబ హింస రక్షణ చట్టం 2005' అందుకు ఉపయోగ పడుతుంది. దీనిని న్యాయవాది హేమా వెంకట్రావ్ రచించారు. 56 పేజీల చిన్ని పుస్తకమైతేనేం కుటుంబ హింస గురించి, కుటుంబ హింస రక్షణ చట్టం గురించి ఎన్నో విషయాలను ఎరుకపరుస్తుంది. అసలు కుటుంబ హింస అంటే ఏంటి? అది ఏయే రూపాల్లో వుంటుంది? దీనికి సంబంధించి ఐక్యరాజ్యసమితి ఇచ్చిన నిర్వచనం ఏంటి? కుటుంబ హింస మూలాలు ఎక్కడున్నాయి? ఎప్పటినుంచి వేళ్లూనుకున్నాయి? రాజ్యహింస కుటుంబ హింసకు ఆజ్యం పోస్తుందా? ప్రపంచీకరణ ప్రభావం కుటుంబహింస మీద ఎలాంటి ప్రభావం చూపిస్తుంది? కుటుంబహింస రక్షణ చట్టం అమలులో రాజ్యం-ప్రభుత్వ యంత్రాంగ పాత్ర ఎంత వరకు వుంది? ఈ నేపథ్యంలో ఉద్యమాల అవశ్యకత ఏంటి? ఈ చట్టాన్ని అమలుపరిచే అధికార యంత్రాంగం, సహాయక సంస్థల విధులు ఏంటి? ఉత్తర్వులు, పరిహారం పొందే విధానం ఏంటి? వంటి విషయాలను సాధారణ పరిభాషలో మామూలు గృహిణులకు కూడా అర్థమయ్యేలా రూపొందించారు హేమా వెంకట్రావ్.

సామాజిక, రాజకీయ, ఆర్థిక నిర్మాణాల మూలాల్ని అర్థం చేసుకోకుండా కుటుంబ హింసకు వ్యతిరేకంగా సమానత్వ దిశగా పోరాడలేమన్న అవగాహన కల్పించే ప్రయత్నమే ఈ ప్రచురణ. మహిళల కోసం చేసిన ఈ చిరు ప్రయత్నం అభినందనీయం.

స్త్రీలు- కుటుంబ హింస రక్షణ చట్టం 2005, హేమా వెంకట్రావ్, వెల: 25/-, పేజీలు:56, ప్రతులకు: విశాలాంధ్ర పబ్లికేషన్స్, హైదరాబాద్.

- కొమ్మాలపాటి అల



ప్రపంచీకరణ నేపథ్యంలో

"మేడే" కవితలు

సంకలన కర్త: డా॥ ఎస్వీ సత్యనారాయణ

వెల:10/-, పేజీలు:46

ప్రతులకు:

నీలం రాజశేఖర రెడ్డి పరిశోధనా కేంద్రం

కొండాపూర్, హైదరాబాద్.

చరిత్ర గతినే మార్చివేసిన

మహత్తర అక్టోబరు విప్లవం

90 సంవత్సరాలు

వెల: 8/-, పేజీలు: 35

ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,

అబిడ్స్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్.



కదిలించే కథలు

కథ రాయడం ఒక యుద్ధం లాంటి ప్రక్రియ. తన లోపల నిబిడమై ఉన్న భావాలతో, బయటి ప్రపంచంలోని వాస్తవాలతో సాగే మహాసంగ్రామం అది. అక్షరాల భావాలు గుండె లోతుల్లోంచి ఎగిసి పడ్డప్పుడు జన జీవితం ప్రత్యేకమైన 'వ్యాఖ్యానాల్లా' కాకుండా - జీవితానికి దర్పణంలా నిలిచిపోతాయి. కథల కోసం ఎక్కడో తడిమి చూసే అవసరం లేకుండా, నిజాయితీగా పల్లెటూరి ధూళీ... దుమ్ము మధ్య ఇంకిపోయిన జీవితాల గాథలను 'గౌరు నాయుడు' బలంగా తీసుకొచ్చి పాఠకుల ముందుంచారు. కథల్లోని మూలాలను జాగ్రత్తగా పరిశీలించి 'వ్యథార్థ జీవిత యథార్థ దృశ్యాలను', కళింగాంధ్ర మాండలిక పదజాలంలో బంధించటం 'గౌరు నాయుడు'కే చేతనైంది. ఆయన కథకుడే కాదు. గేయ రచయిత. స్వరకర్త, గాయకుడు కూడానూ. 'గ్రామంలో కూచొని తినేవోళ్ళకి గుండెకాయలు. కష్టపడి పని చేసే వానికి కాళ్ళ ఎముకలు'- సంపుటిలోని కథల్లో గ్రామ జీవితంలోని 'వాస్తవికత' క్షణంక్షణం గుండెలను తట్టిలేపే సత్యాలను భూతద్దంలో చూసుకోవచ్చు. 'దొరలొచ్చింతర్వాత రైతన్నోడికి సుఖముందేటీ?' అని ప్రశ్నించే 'సెగ' 'రైతుల్ని నమ్ముకున్న వృత్తుల వాళ్ళు క్రమ క్రమంగా ఊరొదిలి పట్నం బస్సెక్కే వలస విధానాల' కళాకృతిగా నిలిచిన 'భూమి పుందు', సహజ సంపదల్లా ఉన్న మానవత 'సొమ్మే పపంచకం' అంటూ విచ్ఛిన్నమయే విధానం, దళితుల జీవితాల కన్నీటి గాథ 'నాణెం కింద చీమ' వర్గ వ్యవస్థలో వృత్తి కళాకారుల గుండె గోస 'ఏం మిగిలింది'లోని సజీవ వాక్యాలు- 'పాటల్ని కన్న తండ్రులు యీదులల్ల అడుక్కు తింటుంటే, పాటల్ని ఎత్తుకొచ్చి నోళ్ళు కార్లల్లో వూరేగుతుండ్రు" కథకుడి తీర్పును బల్లగుద్ది మరీ విన్పిస్తాయి.

'ఆర్తి' - కొండోళ్ళ, విప్లవ కారుల, వాస్తవాల ప్రతిబింబం. 'ముంపు'- ప్రాజెక్టులు ఆ ప్రాంత ప్రజల జీవితాలలో రాజకీయంగా ఆడుకునే వైఖరిని దర్శిస్తుంది. 'మట్టికీ, మనిషికీ మధ్య ముడిపడి ఉన్న మమతానుబంధాలు మాసిపోయే వ్యాపార బంధాల లోకరీతి'ని గంటెడ గౌరునాయుడు కలం బలంగా శక్తితో, ఆలోచింప చేసే తీరుతో చిత్రించింది. 184 పేజీల్లో డజను కథలున్నాయి. అందులో వర్తమానపు జీవితం కన్పిస్తుంది. అవాంఛనీయ పరిణామాల ప్రశ్నలూ ఉద్భవి స్తాయి. మంచీ, మానవత, స్వేచ్ఛా, సమానత్వం ఉనికి ఏదీ? అన్న ప్రశ్నలకు పాఠకులే ఓపిగ్గా జవాబిచ్చుకునే విధంగా కదిలించే కథలు... చదివి తీరాలి అన్పించే కథలు... కళింగాంధ్ర భాష ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ఇతర ప్రాంతం వాళ్ళకు కాస్తంత ఇబ్బందిగా అన్పించినా పేజీల నిండా జీవితం 'ప్రాణ వాయువు' వ్యాపించి ఉంది కాబట్టి అదో అవరోధం కాకూడదు.

ఒక రాత్రి
రెండు స్వప్నాలు

గంటేడ గౌరునాయుడు

'ప్రాణవాయువు' అందితేనే కదా సాగేది మనుగడ...!? జీవిత పోరాటం!?...

"ఒక రాత్రి - రెండు స్వప్నాలు" (కథలు), వెల: 50/-, పేజీలు: 184, ప్రతులకు: ఎస్. కె. పబ్లికేషన్స్, సమీరా రెసిడెన్సీ, రాజ్యలక్ష్మి థియేటర్ దగ్గర, విజయనగరం-535 002.మరియు అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు.

- డా॥ జె.పి. వైద్య



స్నేహమంటే ఇదేరా!

ఏంటండీ అలా ఆశ్చర్యంగా చూస్తున్నారు? పిల్లిని చూసీచూడగానే పరుగు లంకించుకునే ఎలుక, ఎలుకను చూడగానే గుటుక్కున మింగేసే పిల్లి ఆడుకుంటున్నాయేంటి? వరదల్లో కొట్టుకొస్తున్న ఎలుకను బెకబెక కప్పగారు వీపుమీద ఎక్కించుకొని ఒడ్డుకు చేర్చుతుండడమేంటి? అనుకుంటున్నారా? హాయిగా అన్నీ మర్చిపోయి స్నేహంగా వుండాలిగానీ... జాతివైరం గురించి ఆలోచిస్తే...ఎలాగండీ.

ప...ద...హా...రు పిల్లల తల్లి

పిల్లలకు పాలిస్తూ...పరవశించిపోతున్న ఈ శునకరాణి పేరు కెల్లీ. వయసు రెండేళ్లు. వుండేది నార్‌ఫోక్‌లో. గత నెలలో అక్షరాలా ప..ద..హా..రు కుక్కపిల్లలకు జన్మనిచ్చింది. వాటిని చూసుకొని కెల్లీ కంటే కెల్లీ యజమానురాలే తెగ సంతోషపడిపోతోంది. ఒక్కో కుక్కపిల్ల ఖరీదు 700 పౌండ్లు మరి. ఇంక సంతోషం కాక మరేంటి?

బొమ్మలను చూసి 'ఐస్' అయ్యారా?

ఈ భారీ మంచు బొమ్మలను ఇటీవల చైనాలోని బోస్టన్ లేక్ సమీపంలో తయారుచేశారు. చూశారుగా ఒక్కో బొమ్మ ఎంత పెద్దగా వుందో! వాటి ముందు మనుషులు లిల్లీపుట్లు లాగా కనిపిస్తున్నారుకదూ. ఈ భారీ మంచు బొమ్మలను చూసిన వారు మనసు పారేసుకుని అక్కడి నుంచి కదలడం లేదట. సందర్శకులను అవి అంతగా 'ఐస్' చేసేస్తున్నాయి మరి.

తోడేలు ఏడు మేకపిల్లలు



సాహిల్

జరిగినకథ

ఒక మేకకు ఏడు పిల్లలు. ఓసారి పిల్లలను ఇంటిదగ్గర వదిలిపెట్టి మేత కోసం అడవిలోకి వెళ్లాల్సివస్తుంది. పొరుగునా వుండే తోడేలు వాటిని తినేస్తుందేమోనన్న భయం మేకను వెంటాడుతుంది. అయినా వెళ్లక తప్పదు కదా. అందుకే పిల్లలకు తోడేలు విషయమంతా వివరించి... జాగ్రత్తగా వుండమని చెప్పి వెళ్తుంది. కానీ... మాయదారి తోడేలు తన తెలివితేటలతో మేకపిల్లలు తలుపు తెరిచేలా చేస్తుంది. ఆ తర్వాత...

తోడేలును చూడగానే మేకపిల్లలన్నీ భయంతో వణికిపోతూ...ఇంట్లో తలా ఒక దిక్కుకు పరుగెట్టాయి. కాసేపు వాటికి ఏం చేయాలో అర్థం కాలేదు. తోడేలుకు కనిపించకుండా ఎక్కడైనా దాక్కోవాలని అనుకున్నాయి. ఒక మేకపిల్ల చెంగుచెంగున ఎగురుతూ లోపలికెళ్లి టేబుల్ కింద నక్కింది. రెండవది మంచం కింద దాక్కుంది. మూడవది పొయ్యిగట్టు కిందకు చేరింది. నాలగవ మేకపిల్ల వంటింట్లో దాక్కుంది. ఐదవ మేకపిల్ల కప్‌బోర్డ్‌లో దాక్కుంది. ఆరవది గిన్నెలు పెట్టే బొచ్చెలో నక్కింది. ఏడవది కూరగాయల బుట్టలో దాక్కుంది. తోడేలు తమని తినేస్తుందేమోనన్న భయంతో వాటి గుండెలు వేగంగా కొట్టుకోసాగాయి. కాళ్లు చేతులు వణికిపోసాగాయి.

తోడేలు తెలివి తక్కువది కాదుగా. ఒక్కొక్క మేకపిల్లను పట్టుకుని ఆత్రంగా గుటుక్కున మింగేసింది. మళ్లీ నమిలి తింటే ఆలస్యమౌతుందికదా. అలా ఆరు మేకపిల్లలను గుటకాయ స్వాహా చేసేసింది. కూరగాయల బుట్టలో దాక్కున్న ఏడవ మేకపిల్ల మాత్రం దానికి కనిపించలేదు. అలా అది బతికిపోయింది. చాలాసేపు దానికోసం వెతికీవెతికీ వెళ్లిపోయి హాయిగా చెట్టునీడలో నడుం వాల్చి గురకపెడుతూ నిద్రపోసాగింది తోడేలు.

* * *

ఏడు మేకపిల్లలను తలుచుకుంటూ... తను సేకరించిన ఆహారాన్ని బుట్టలో పెట్టుకొని ఇంటిదారి పట్టింది మేక. తన చిన్నారులకు తోడేలు నుంచి ఎటువంటి హాని జరగకూడదని మనసులో కోరుకుంటూ... ఎలాగైతేనేమి ఇల్లు చేరింది. వచ్చేసరికి ఇంట్లో కనిపించిన దృశ్యం చూసి హడలిపోయింది. తలుపులు బార్లా తీసి వున్నాయి. పిల్లలు ఎక్కడా కనిపించలేదు. సామానంతా చిందరవందరగా పడున్నాయి. దాంతో గుండె ఆగినంత పనైంది మేకకు. ఏడుస్తూ...ఒక్కొక్క మేకపిల్లను పేరు పెట్టి పిలుస్తూ ఇల్లంతా తిరిగింది. ఎక్కడా మేకపిల్లల జాడలేదు. చివరిగా ఏడవ పిల్లను పిల్చినప్పుడు మాత్రం అది భయపడుతూ మెల్లగా కూరగాయల బుట్టలోంచి బయటకు వచ్చింది. తల్లిని చూడగానే బావురుమని ఏడుస్తూ...విషయం అంతా చెప్పేసింది.

మేకకు తోడేలు మీద పట్టలేని కోపం వచ్చింది. అది ఎక్కడవున్నా పట్టుకొని దాని అంతు చూడాలనుకుంది. కోపంగా ఏడవ మేకపిల్లను వెంటపెట్టుకొని తోడేలును వెతకడానికి బయలుదేరింది. అలా అడవంతా తిరగసాగాయి. చివరికి ఒక చెట్టుకింద హాయిగా గురకపెట్టి నిద్రపోతున్న తోడేలు వాటికి కనిపించింది. దాన్ని చూడగానే మేకపిల్ల వణికిపోయింది. తల్లి మాత్రం కోపంతో ఊగిపోయింది. తోడేలుని కోపంగా చూస్తూ వుండిపోయింది. ఎందుకో దాని కడుపులో ఏదో కదిలినట్టు అనిపించింది.

"సందేహం లేదు. అవి నా మేకపిల్లలే. ఇది నమిలి తినకుండా ఆత్రంగా మింగేసినట్టుంది. పాపం పిల్లలు దాని పొట్టలో గాలి ఆడక తన్నుకుంటున్నట్టున్నాయి. ఎలాగైనా వాటిని కాపాడుకోవాలి" అనుకుంది.

వెంటనే తన ఏడవ చిన్నారివైపు చూసి "తల్లీ! నువ్వు ఇంటికి వెళ్లి కత్తెర, సూది, దారం తీసుకురా. నీ అన్నయ్యలను కాపాడుకుందాం. ఇక్కడ వున్నట్టు వెంటనే రావాలి సుమా" అని పంపించింది.

* * *

ఏడవ మేకపిల్ల రాగానే మెల్లగా తోడేలు దగ్గరకు వెళ్లింది మేక. కత్తెరతో పొట్ట చీల్చింది. అంతే మేకపిల్లలు బిలబిలమంటూ బయటికొచ్చాయి. తల్లిని చూడగానే సంతోషంతో డాన్స్ చేశాయి. వాటిని శబ్దం చేయవద్దన్నట్టు నోటిమీద వేలు పెట్టుకొని సైగ చేసింది మేక. ఆ తర్వాత ఆరు చిన్న సైజు రాళ్లను తెచ్చి తోడేలు పొట్టలో పెట్టి సూదీదారంతో కుట్టేసింది. తన పిల్లలను తీసుకొని హాయిగా ఇంటికి వెళ్లిపోయింది.

ఆ తర్వాత చాలాసేపటికి నిద్రలేచిన తోడేలుకు దాహంగా అనిపించింది. చెరువు దగ్గరకు వెళదామని లేచింది. కానీ పొట్ట బరువుగా అన్పించి వెంటనే కింద కూర్చుండిపోయింది. కాసేపాగి లేచి నడవసాగింది. పొట్టలో రాళ్లు ఒకదానికొకటి తగిలి విచిత్రమైన శబ్దం రాసాగింది. పైగా పొట్టంతా నొప్పిగా వుంది. 'కొంపదీసి మేకపిల్లలు పొట్టలోకి వెళ్లాక రాళ్లగా మారిపోయాయా ఏంటి? ఇప్పుడు నా పరిస్థితి ఏంటి?" అనుకుంటూ.... ఎలాగో నేలమీద పాకుతూ... చెరువు దగ్గరకు చేరింది. నీళ్లు తాగుదామని ముందుకు వంగింది. కానీ...పట్టు తప్పి ముందుకు పడిపోయింది. అక్కడి నుంచి బయటకు రాలేక నీళ్లల్లో అలా మునిగిపోయి చచ్చిపోయింది. తోడేలు పీడా వదిలిపోవడంతో మేక-ఏడు మేకపిల్లలు చాలా సంతోషించాయి.

(అయిపోయింది)